

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ గూండాల దాడిని, వాహనాలను తగులబెట్టిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్రాన్ని రావణకాష్టం లా మారుస్తున్న జగన్ ఆ మంటల్లో కాలిపోవటం ఖాయం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# 'సైకో' మూక బరితెగింపు

- టిడిపి కార్యాలయంపై వైసీపీ గూండాల దాడి
- ఫర్నిచర్, కంప్యూటర్ల ధ్వంసం, వాహనానికి నిప్పు
- టిడిపి శ్రేణులపై రాళ్ళదాడి
- గన్నవరంలో తీవ్ర ఉద్రిక్తత

వైసీపీలో రౌడీ మూకలు వెలరేగిపోయాయి. పట్టపగలే గన్నవరంలో నున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడికి తెగబడ్డాయి. టీడీపీలో గెలుపొంది వైసీపీలోకి ఫిరాయించిన గన్నవరం ఎమ్మెల్యే వంశీ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ సైకో మూక బరితెగించి వ్యవహరించింది. మొన్న పార్టీ కేంద్ర కార్యాలయం, నిన్న మాచర్ల, నేడు గన్నవరంలలో పార్టీ కార్యాలయం పై దాడికి తెగబడటం వైసీపీ నాయకుల అహంకారానికి, అధికార దుర్వినియోగానికి పరాకాష్ట. పట్టపగలే మూకుమ్మడిగా కత్తులు, కర్రలతో కార్యాలయం పై దాడి చేసి భాయోత్పాతం సృష్టించారు. టిడిపి కార్యాలయంలో కంప్యూటర్, ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. కార్యాలయం



ముందున్న వాహనానికి నిప్పు పెట్టారు. వారిని ప్రతిఘటించేందుకు టిడిపి శ్రేణులు ప్రయత్నించాయి. ఈ వార్త తెలుసుకున్న వెంటనే టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టిడిపి శ్రేణులపై వైసీపీ మూకలు రాళ్ల దాడికి తెగబడ్డారు. దీంతో

2లో

### బుద్ధి చెబుతాం: లోకేష్

గన్నవరం తెలుగుదేశం కార్యాలయంపై వైసీపీ సైకోల దాడిని టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. టిడిపిపై జగన్ రెడ్డి చేయిస్తున్న ఒక్కో దాడి వైసీపీకి సమాధి కట్టే ఒక్కో ఇటుక లెక్క అని ఆయన పేర్కొన్నారు. గన్నవరంలో టీడిపి ఆఫీసుపై వైసీపీ గూండాలు దాడి చేసి, నేతలని కొట్టి, వాహనాలను తగలబెడుతుంటే పోలీసులు ప్రేక్షకుల్లా చూడటం ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చ అన్నారు. పాపాలు చేయడంలో శిశు పాలుడిని మించిపోయిన గన్నవరం నటోరియస్ క్రిమినల్‌కి పోగాలం దాపురించిందని చెప్పారు. ఆడిన ప్రతీ తప్పుడు మాటకి, చేసిన ప్రతీ దుర్మార్గ పనికి పశ్చాత్తాప పడే రోజు దగ్గర పడిందని హెచ్చరించారు. టిడిపి నేతలు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని కోరారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అరాచకుడి దురాగతాలకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# ఆకాశంలో ఒక 'తార'



- తారకరత్నకు కన్నీటి నివాళి
- కుటుంబ సభ్యులకు చంద్రబాబు,లోకేష్‌ల ఓదార్పు
- పిల్లల బాధ్యత తనదేనన్న బాలకృష్ణ
- సినీ, రాజకీయ ప్రముఖుల శ్రద్ధాంజలి



నందమూరి తారకరత్న అంత్యక్రియలు ముగిశాయి. బెంగుళూరులోని ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మహాశివరాత్రి పర్వదినాన తారకరత్న కన్నుమూశారు. తారకరత్న పార్థివదేహానికి సినీ రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ లు అంత్యక్రియలు ముగిసే వరకూ అక్కడే వున్నారు. తారకరత్న ఆసుపత్రిలో చేరిన నాటినుంచి అన్నీ తానే అయి ఆ కుటుంబానికి అండగా వున్నారు. తారకరత్న .అరణ వార్త తెలిసిన వెంటనే యువగళం పాదయాత్రలో వున్న లోకేష్ తన యాత్రకు విరామం ప్రకటించి హుటాహుటిన హైదరాబాద్ వెళ్లారు. తారకరత్న పార్థివ దేహానికి తన సతీమణి బ్రాహ్మణితో కలసి శ్రద్ధాంజలి ఘటించారు. తారకరత్న సతీమణి అలేఖ్య ను చంద్రబాబు ఓదార్చారు. తారకరత్న కుటుంబ, పిల్లల బాధ్యతను తాను చూసుకుంటానని బాలకృష్ణ పేర్కొన్నారు.

సినీ, రాజకీయ రంగాలలో అజాత శత్రువుగా, సౌమ్యునిగా, మంచివాడుగా పేరొందిన తారకరత్న మరణం అందరికీ అశనిపాతం అయింది. సర్వత్రా విషాద వాతావరణం నెలకొంది.అభిమానులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఒకదశలో అందర్నీ ఓదారుస్తూ చంద్రబాబు సైతం భావోద్వేగానికి గురయ్యారు.

**తారకరత్న మృతి తీరని లోటు.. చంద్రబాబు**

నందమూరి తారకరత్న పార్థివ దేహానికి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. మోకిలాలోని తారకరత్న నివాసానికి సతీమణి భువనేశ్వరితో కలిసి

2లో



స్కూళ్ళన్నీ ఇరగొట్టి మళ్ళీ కట్టి,విలీనం చేస్తే పిల్లలకు విద్య ఎలా వస్తుంది గిరీశం!?

# చంద్రబాబుతోనే యువత భవిత

- తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం టిడిపి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ -



- మద్యం కేసు ముద్దాయితో తలపడుతున్న ఉన్నత విద్యావంతుడు
- ఇప్పటికే వేలాదిమందికి ఉద్యోగావకాశాలు కల్పన
- మహిళల స్వయం ఉపాధికి ఊతం
- ఉత్తమ ఎంటర్ ప్రేన్యూర్‌గా కేంద్రప్రభుత్వ అవార్డు
- చంద్రబాబు ట్రాక్ రికార్డే టిడిపి గెలుపుసూత్రం

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సత్తా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు మాత్రమే వున్నదని శాసనమండలి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ వెల్లడించారు. సమాజంలోని అన్నివర్గాల ప్రజలు

2లో

చైతన్యరథం

# 'సైకో మూక' బరితెగింపు

(మొదటిపేజి తరువాయి)

టిడిపి శ్రేణులు సైతం రాళ్లతో ప్రతిఘటించారు. టిడిపిలో గెలుపొంది వైసీపీ లోకి ఫిరాయించినప్పటి నుంచి వంశీ పార్టీ అధినేత చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లపై అసభ్య పదజాలంతో దూషించిన సంఘటనలు వున్నాయి. సాక్షాత్తు సిగ్గుపడే విధంగా వున్నాయి. అప్పటి నుంచి అసందర్భ, అనుచిత వ్యాఖ్యలతో టిడిపి శ్రేణులను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి. వంశీ వ్యాఖ్యలను టిడిపి నాయకులు తిప్పికొడుతున్నారు. "మేము ఎవరినైనా ఏదైనా అంటాం. అది మా హక్కు. మమ్మల్ని మాత్రం ఎవరూ ఏమీ అనకూడదు" అన్న చందాన వంశీ వర్గీయులు వ్యవహరించ సాగారు. ఆ క్రమంలోనే సోమవారం టిడిపి కార్యాలయం పై దాడికి తెగబడ్డారు. ప్రజలలో రోజురోజుకు అధికమవుతున్న



వ్యతిరేకత, స్వంత పార్టీలో అసమ్మతి తదితర పరిణామాలను జీర్ణించుకోలేక ఉక్రోషం తోనే ఈ విధమైన దాడులకు పాల్పడుతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**జాతీయ రహదారిపై ఆందోళన**

తమ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టిడిపి శ్రేణులు జాతీయ రహదారిపై బైఠాయించాయి. దీంతో కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ స్తంభించింది. అంతకుందు టిడిపి శ్రేణులు పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగాయి. కార్యాలయంపై దాడికి పాల్పడి, వాహనాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. వైసీపీ మూకలు దాడికి పాల్పడిన సమయంలో పోలీసులు అక్కడకు చేరుకున్నప్పటికీ, వారిపై చర్యలు తీసుకోకుండా ప్రేక్షకపాత్ర వహించారని టిడిపి నాయకులు ఆరోపించారు.

**జగన్ రెడ్డి పాలనకు పరాకాష్ట: అచ్చెన్న**

సైకో సీఎం అండతో వైసీపీ ఆకు రౌడీలు చెలరేగి పోతున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి జగన్ రెడ్డి పాలనకు పరాకాష్ట అని అన్నారు. టిడిపి కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని, అది చేయించిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం
296.6కి.మీ
23వ రోజు షెడ్యూల్ (21.02.2023)

ఉదయం

8.00: శ్రీకాళహస్తి ఆర్టివో ఆఫీస్ ఎదుట విడిది కేంద్రంలో ముస్లింలతో ముఖాముఖి.

9.00: పాదయాత్ర ప్రారంభం.

9.20: మిట్టకండ్రిగలో స్థానికులతో మాటామంతీ.

11.00: తొండంనాడులో స్థానికులతో మాటామంతీ.

11.15: తొండమానుపురం దిగువ వీధిలో 300 కి.మీ పూర్తి అయిన సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరణ.

11.20: తొండమానుపురం దిగువ వీధిలో మహిళలతో ముఖాముఖి.

12.10: సుబ్బానాయుడు కండ్రికలో స్థానికులతో మాటామంతీ.

1.30: వెంకటాపురంలో భోజన విరామం

సాయంత్రం

2.30: బండారుపల్లిలో వన్యకుల క్షత్రియులతో సమావేశం.

4.00: బండారుపల్లిలో స్థానికులతో మాటామంతీ.

5.30: కోబాక విడిది కేంద్రంలో బస.

# ఆకాశంలో ఒక 'తార'

(మొదటిపేజి తరువాయి)

వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబు తారకరత్న పార్థివ దేహానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తారకరత్న భార్య అలేఖ్య, కుటుంబ సభ్యులను పరామర్శించారు. తామంతా ఉన్నామని ధైర్యంగా ఉండమని అలేఖ్యకు చంద్రబాబు చెప్పారు. అనంతరం మీడియాతో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. తారకరత్న మృతి చాలా దురదృష్టకరం. బాధాకరం. తారకరత్న కోలుకుని మళ్లీ తిరిగి వస్తారని ఆశించాం. 23 రోజులు మృత్యువుతో పోరాడి తారకరత్న చనిపోయారు. గత నెల 27వ తేదీ యువగళం కార్యక్రమంలో తారకరత్న హార్ట్ ఎటాక్‌కు గురయ్యారు. స్థానికంగా ట్రీట్మెంట్ అందించి తారకరత్నను బెంగుళూరు తరలించాం. బతికించుకునేందుకు ఎంతో ప్రయత్నించినా తారకతర్న మాకు దక్కలేదు. చిన్న వయసులో తారకరత్న చనిపోవడం బాధేస్తోంది. సినీ రంగంలో మంచి భవిష్యత్తు ఉన్న వ్యక్తి తారకరత్న. ఒకేరోజు తొమ్మిది సినిమాలు ప్రారంభోత్సవం చేసిన రికార్డు కూడా ఆయన దక్కించుకున్నారు. అమరావతి అనే సినిమాకు తారకరత్న నంది అవార్డు పొందారు. ఎప్పుడూ రాజకీయాలపట్ల ఆలోచన ఉన్న వ్యక్తి. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన ఉందని తారకరత్న చెప్పారు. సమయానుకూలంగా నిర్ణయం తీసుకుందాం అని నేను తారకరత్నకు చెప్పాను. తారకరత్న ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని చంద్రబాబు నాయుడు అన్నారు.

**టిడిపి అధ్యక్షులు నివాళి**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్ లు తారకరత్నకు ఘనంగా నివాళి అర్పించారు. తారకరత్న కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. రెండు రాష్ట్రాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, తారకరత్న అభిమానులు పెద్ద సంఖ్యలో నివాళి అర్పించారు. తారకరత్న పార్థివ దేహాన్ని మోకిలా లోని నివాసం నుంచి అభిమానుల కడసారి చూపు కోసం ఫిల్మ్ ఛాంబర్ కు తరలించారు. అనంతరం సోమవారం సాయంత్రం మహాప్రస్థానం లో అంత్యక్రియలు నిర్వహించారు. చంద్రబాబు, బాలకృష్ణ లు తారకరత్న పార్థివ దేహం వెంట మహాప్రస్థానం వరకు అదేవాహనంలో వెళ్లారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే యువత భవిత

(మొదటిపేజి తరువాయి)

ప్రస్తుత ప్రభుత్వంతో విసిగి వేసారిపోయి, నిత్య నరకం చూస్తున్నారని, ఈ ఎన్నికలలో టిడిపి అభ్యర్థులను గెలిపించటం ద్వారా వారిలోవున్న కసి ప్రస్ఫుటం చేసేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు. శాసనమండలి తూర్పు రాయలసీమ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఉన్నత విద్యావంతుడు. అంతేగాక ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి స్వయంగా కల్పించి ఆదర్శంగా నిలిచారు. వర్తమాన సమాజం, నేటి యువత కోరుకునే అన్నిలక్షణాలు డాక్టర్ శ్రీకాంత్ లో వున్నాయి. మహోన్నత భావాలతో యువతకు దారిచూపుతూ ఉత్తమసమాజ నిర్మాణానికి దోహదపడుతున్న డాక్టర్ శ్రీకాంత్, మద్యం కేసులలో ముద్దాయిగా వున్న వారితో ఎన్నికలలో తలపడుతున్నారు. దీంతో పట్టభద్ర ఓటర్లలో అభ్యర్థుల పట్ల ఇప్పటికే ఒక అంచనా ఏర్పడింది. గ్రామీణ ప్రజా సమస్యలపట్ల సంపూర్ణ అవగాహన వున్న కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన డాక్టర్ శ్రీకాంత్ పట్ల విద్యావంతులు అందరూ ఆకర్షితులు అవుతున్నారు. డాక్టర్ శ్రీకాంత్ తాత రెండు సార్లు సర్పంచ్ గా పనిచేస్తే, తండ్రి కంచర్ల రామయ్య ఒక ప్రముఖ పాత్రికేయునిగా ఎన్నో ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి కృషిచేశారు. నిబద్ధతగల పాత్రికేయునిగా రామయ్య ఇప్పటికీ గుర్తింపుపొందారు. తమ కుటుంబమంతా తెలుగుదేశం పార్టీ తోనే మమేకం అయి వున్నందున తనకు సైతం చిన్నతనం నుంచే పార్టీ పట్ల అభిమానం ఏర్పడిపోయిందన్నారు. తాను విద్యాభ్యాసం పూర్తిచేసి ఒక ఉద్యోగిగా, తర్వాత ఐటి కంపెనీ స్థాపకునిగా ఎదిగేందుకు చంద్రబాబు ప్రేరణే కారణమని శ్రీకాంత్ వివరించారు. విదేశాలలో పనిచేసినప్పుడు, చంద్రబాబు కృషి ఫలాలు ఎన్నో దేశాలలో కనిపించాయన్నారు. కంచర్ల ఫౌండేషన్ ద్వారా ఎంతోమందికి చేయూత నిస్తున్నారు.

2008లో తెలుగు సాంకేతిక నిపుణుల విభాగం బాధ్యతలు చేపట్టి చురుగ్గా పనిచేసినట్టు డాక్టర్ శ్రీకాంత్ చెప్పారు. 2009 ఎన్నికలలో టిడిపి స్టార్ క్యాంపెయినింగ్ కమిటీలోనూ, 'బ్రింగ్ బ్యాక్ బాబు' బృందంలోనూ కీలక సభ్యునిగా పనిచేసినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగాల కల్పనకోసం 2013 లో కందుకూరులో ఎయిర్ టెల్ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి ఆరున్నర సంవత్సరాల పాటు నిర్వహించానన్నారు. ఆ సమయంలో నాలుగున్నర వేలమందికి ఉద్యోగాలు కల్పించినట్టు చెప్పారు. అందుకుగాను అప్పటి కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు చేతులమీదుగా బెస్ట్ ఎంటర్ ప్రేన్యూర్ అవార్డు స్వీకరించారు. కేంద్రప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తూ మహిళా సాధికారత కోసం కృషి చేసినట్టు డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో యువతకు ఉద్యోగావకాశాలు పెద్ద ఎత్తున కల్పించటం కేవలం ప్రభుత్వం రంగంలోనే సాధ్యపడదని, ప్రయివేటు ఐటి రంగాలతోనే సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ దిశగా అవకాశాలను పెంపొందించగల సత్తా కేవలం చంద్రబాబునాయుడు కు మాత్రమే వున్నదన్నారు. అందుకు హైదరాబాద్ నగరం నేడు విశ్వనగరంగా గుర్తింపు పొందటమే నిదర్శనమని చెప్పారు.

**గెలుపుకు భరోసా ఇదే**

ఈ ఎన్నికలలో తన విజయానికి పలు అంశాలు భరోసా కల్పిస్తున్నాయని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల, రెండున్నర లక్షల ఉద్యోగాల కల్పన వంటి వైసీపీ మోసపూరిత వాగ్దానాలను నమ్మి యువత మోసపోయిందని చెప్పారు. ఎన్నికలలో గెలుపొందిన తర్వాత నిరుద్యోగులకు వైసీపీ ప్రభుత్వం మొండిచేయి చూపిందని తెలిపారు. టిడిపి హయాంలో ఉద్యోగ, ఉపాధి కల్పన, నిరుద్యోగ భృతి ఇచ్చిన విషయాన్ని యువకులంతా గుర్తుచేస్తున్నారని, వారంతా నూరుశాతం టిడిపికే ఓటువేసేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు. అదేవిధంగా టిడిపి హయాంలో మెగా డీఎస్సీ నిర్వహించటంతో పాటు, ఆర్థిక లోటు వున్నప్పటికి 43 శాతం ఫిట్మెంట్ ఇవ్వటం, ఆత్మగౌరవాన్ని కాపాడటం వంటి చర్యలతో ప్రస్తుత పరిస్థితిని ఉపాధ్యాయ వర్గాలు బేరీజు వేసుకుంటున్నాయన్నారు. సిపిఎస్ రద్దు సాధ్యం కాదని తెలిసే అప్పట్లో చంద్రబాబు ఆ ఉద్యోగులకు దేశంలోనే మొదటిసారిగా గ్రాట్యుటీ, ఫామిలీ పెన్షన్ స్కీమ్ లను ప్రవేశపెట్టారని చెప్పారు. అదేవిధంగా సచివాలయ ఉద్యోగుల ప్రొబేషన్ ను 9 నెలలు ఆలస్యంగా ప్రకటించి, ఆ కాలానికి పెంచి వేతనాలు ఇవ్వకపోవటం, వారిచేత ప్రభుత్వం విపరీతమైన చాకిరీ చేయించుకుంటున్నదని, ఈ కారణంగా వారిలోనూ తీవ్ర అసంతృప్తి వుందని వివరించారు. ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు సైతం అసంతృప్తితో వున్నాయని చెప్పారు. ఆ సంస్థలకు అనుమతుల మంజూరు, 3 ఏళ్లకొకసారి రెన్యూవల్ చేయించుకోవాలన్న నిబంధనతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆ విషయాన్ని యువగళం పాదయాత్రలో వున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకెళితే సానుకూలంగా స్పందించి పాత పద్ధతులు పునరుద్ధరిస్తామని చెప్పారని తెలిపారు. వైసీపీ పాలనలో ఏ వర్గానికి మనశ్శాంతి లేకుండా పోయిందని, ప్రస్తుతం జరగనున్న శాసనమండలి ఎన్నికల ద్వారా వైసీపీకి గుణపాటం చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా వున్నారని డాక్టర్ శ్రీకాంత్ చెప్పారు.

చైతన్యరథం

# నందమూరి తారకరత్నకు అశ్రు నివాళి
























## బాధితులను బలిపశువులను చేస్తారా?

**డీజీపీకి రాసిన లేఖలో చంద్రబాబు ఆగ్రహం**

రాష్ట్రంలో వైసిపి గూండాలకు పోలీసులు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు కనిపిస్తుందని వైసిపి కార్యకర్తలు. నేతలు దాడులు చేస్తుంటే పోలీసుల మౌనంగా చూస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు డీజీపీకి రాసిన లేఖలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జీసీ నాయకుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా కుటుంబసభ్యులను ఫోన్ చేసి బెదిరించటం, పట్టాభిరాంను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేయటం వంటి ఘటనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టాభిని పోలీసులు అరెస్టు చేశారా? కిడ్నాప్ చేశారా అని ప్రశ్నించారు. నిందితులపై చర్యలు తీసుకోకుండా బాధితులపై కేసులు పెడుతూ వారిని బలిపశువులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం దోషులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఆకు రౌడీలకు సైకో సీఎం అండ : అచ్చన్న

సైకో సీఎం అండతోనే రాష్ట్రంలో వైసీపీ ఆకురౌడీలు చెలరేగిపోతున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చన్నాయుడు ఆరోపించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జగన్ రౌడీ పాలనకు పరాకాష్ట అని ఆయన పేర్కొన్నారు. వైసీపీ రౌడీ మూకలు పట్టపగలే కార్యాలయంలోకి చొరబడి కార్యాలయంపై కర్రలు, రాళ్లతో దాడి చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. గన్నవరంలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరాచకం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందన్నారు. ఈ దాడికి సూత్రధారి వంశీనే, అతని కనుసన్నల్లోనే దాడి జరిగిందని ఆరోపించారు. బజారు రౌడీలా వంశీ బరితెగించి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వంశీ ,ఒక్క ఏడాది ఓపిక పట్టు నీతల పొగరు అణిచివేస్తాం. అని హెచ్చరించారు. టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన వారిని, చేయించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## వంశీ భవిష్యత్తులో పశ్చాత్తాపపడక తప్పదు : కాల్వ శ్రీనివాసులు



వల్లభనేని వంశీ చేస్తున్న తప్పుడు పనులకు భవిష్యత్‌లో పశ్చాత్తాప పడక తప్పదని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ రౌడీ మూకల దాడి దుర్మార్గం. ఈ ఘటన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ . గతంలో ఎన్నడూ గన్నవరంలో ఇలాంటి సంస్కృతి లేదు. వైసీసీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రౌడీ మూకలు చెలరేగిపోతున్నాయి. దాడులు చేసి వైసీపీ గూండాల్ని వదలి నిరసన తెలిపిన టీడీపీ నేతల్ని అరెస్టు చేయటం ఏంటి? వల్లభనేని వంశీ ఇప్పుడు చేస్తున్న తప్పుడు పనులకు భవిష్యత్‌లో పశ్చాత్తాపపడక తప్పదని ఆయన అన్నారు.

# గన్నవరంలో హైటెన్షన్ ..

- పట్టాభి రహస్య ప్రాంతానికి తరలింపు
- పట్టాభి కారు ధ్వంసం
- పట్టాభి కుటుంబ సభ్యుల ఆందోళన





వైసీపీ మూకలు పేట్రేగిపోవటంతో గన్నవరం లో భయానక వాతావరణం నెలకొని వున్నది. వైసీపీ గూండాలు బరితెగించి రోడ్లపై యధేచ్ఛగా వీర విహారం చేశారు. వారిని నియంత్రించాల్సిన పోలీసు యంత్రాంగం ప్రేక్షకపాత్ర వహించింది. వైసీపీ దాడిని తెలుగుదేశం శ్రేణులు సైతం గట్టిగానే ప్రతిఘటించాయి. గన్నవరంలో టిడిపి కార్యాలయంపై దాడి వార్త తెలియగానే వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు అక్కడకు చెరుకోసాగాయి. వారిని అడ్డుకునేందుకు పోలీసులు ఎక్కడికక్కడే బ్యారికేడ్ లను ఏర్పాటు చేశారు. విజయవాడ నుంచి గన్నవరం వైపు వెళ్లే వాహనాలు అన్నింటినీ క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అదనపు పోలీసు బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. గన్నవరం లో ప్రస్తుతం హై టెన్షన్ వాతావరణం నెలకొని వుంది..

**పట్టాభి అదృశ్యం**

తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం అదృశ్యం కావటంతో టిడిపి శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమైంది. కార్యాలయంపై దాడి వార్త తెలియగానే ఆ ప్రాంతానికి వెళ్లిన పట్టాభిని యూనిఫారం లో వున్న వ్యక్తి వాహనం లో తీసుకెళ్లారని అక్కడి కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. పట్టాభిని తీసుకెళ్ళింది, పోలీసులా లేక వెరేవరైనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ప్రభుత్వానిదే బాధ్యత**

మరోవైపు పట్టాభి సతీమణి మీడియా ముందువచ్చి తన భర్తకు ఏదైనా జరిగితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. గన్నవరం లో టిడిపి కార్యాలయం పై దాడి వార్త తెలుసుకున్న వెంటనే పట్టాభి అక్కడకు వెళ్లారని, పోలీసులు పట్టుకు వెళ్లినట్టు చెబుతున్నారన్నారు. అయితే పోలీసు స్టేషన్ లో డ్రైవరు. పి ఎ మాత్రమే వున్నారని, పట్టాభి లేరన్నారు. పట్టాభి ఫోన్ సైతం స్విచ్చాఫ్ చేసి వున్నదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

**పట్టాభి కారు ధ్వంసం**

పట్టాభి కారును గన్నవరం వద్ద వైసీపీ గూండాలు ధ్వంసం చేశారు. విచ్చల విడిగా రాళ్ళు విసరటంతో భయానక వాతావరణం నెలకొని వున్నది. రాళ్లదాడిలో సీఐ కనకయ్యకు గాయాలయ్యాయి.వైసీపీ అరాచకాలను నిరసిస్తూ టిడిపి శ్రేణులు ఆందోళనకు దిగారు.

**అక్రమ అరెస్ట్**

గన్నవరం లో టిడిపి కార్యాలయంపై దాడిని ఖండిస్తూ అక్కడకు వెళ్లిన నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ రావు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, బోడే ప్రసాద్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడాలి : కొల్లు రవీంద్ర



గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై ఏమ్మెల్యే వంశి వర్గీయులు దాడి చేయడాన్ని నపుంసక చర్యగా భవిస్తున్నామని కొల్లు రవీంద్ర ఖండన ఇవ్వడం జరిగింది. వంశి లాంటి ఎమ్మెల్యే లు ప్రజాస్వామ్య బద్దంగా పోరాడి రాజకీయాల్లో ముందుకెళుతారు అనుకున్నాను. కానీ ఈ వంశి పార్టీ కార్యాలయంపై దాడికి తెగబడటాన్ని చూస్తే అతనిలో ఎంత పిరికిపంద దాగివున్నాడో అర్థమవుతోందని ఎద్దేవా చేసాడు. తెలుగుదేశం పార్టీలో ఉన్నత వరకు వంశి ఒక మగాడిలా రాజాకీలు చేయడాన్ని చూసాను కానీ వైసీపీ పార్టీలోకి చేరి జగన్ సాంగత్యం వళ్ళ వంశి కూడా ఇలా మారిపోయి ఒక పోలీస్ కంప్లైంయెంట్ కె భయపడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి చేస్తున్నాడంటే అతని భవిష్యత్తు అతనికి అర్థమయింది అని అనుకుంటున్నా. రేపు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అతను వుంచిన దానికన్నా ఎక్కువ అతనికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాము గుర్తుపెట్టు కోవాలని హితవు పలుకుతున్న అన్నారు. అంతే కాదు జగన్ సైకో పాలనకు ఇది ప్రత్యక్ష నిదర్శనం కూడా అన్నారు. అందుకే చంద్రబాబు గారు సైకో పోవాలి సైకిల్ రావాలి అని చెబుతున్నారు. ఇప్పటికైనా విజ్ఞులైన ప్రజలు ఈ రాక్షశ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. మీ రాక్షశ ఆలోచనలే తెలుగుదేశానికి విజయ సోపానాలని తెలిపారు. ఈ ఘటనతో వైసీపీ ప్రభుత్వం ఫ్రస్టేషన్ బయటకు వస్తుందన్నారు.

## టిడిపిని ఎదుర్కోలేక కార్యాలయాలపై దాడులు..!



గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వంశీ అనుచరులు వైసీపీ గుండాల దాడిని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సైకోలకు గుండెల్లో భయం మొదలైంది..తెలుగుదేశం పార్టీని ధీటుగా, దమ్ముగా ఎదురుకోలేక కార్యాలయాలపై దాడులు సిగ్గుచేటని అన్నారు. వైసీపీ పార్టీ దిగజారుడు రాజకీయాలు రోజు రోజుకు రాష్ట్రంలో ఎక్కువ అయిపోయాయి. మొన్న నారా చంద్రబాబు నాయుడు గారికి వస్తున్న ప్రజాధారణ చూసి నేరుగా ఎదురుకోలేని తాడేపల్లి రాజప్రసాదం ప్యాలెస్ పిల్లి అధికారులను అడ్డంపెట్టుకొని ఆయనను అడ్డుకోవాలని చూడటం సిగ్గుచేటు. నారా లోకేష్ పాదయాత్రతో వైసీపీ నేతలకు ఊపిరి ఆడక, దడ మొదలైయింది. రాష్ట్రములో వైసీపీ రావణకాష్ట మండుతుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ప్రతిపక్ష నేతలపై మరియు వారి కార్యాలయాలపై వైసీపీ నేతలు దాడులకు తెగబడుతున్నారు. గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి చేసి కార్యాలయ సామగ్రి ధ్వాంశం చేయడం, వాహనాలు తగలపెట్టడం ఏంటి ఈ దుర్మార్గపు చర్యలని ప్రశ్నించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



పాదయాత్రను అడ్డుకోడానికి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు ప్రజలకు అర్థమవుతున్నాయి. ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి పాదయాత్రలో పాల్గొని చంద్రబాబునాయుడుకి శక్తి ఇస్తున్నారు.

- మాజీ మంత్రి శ్రావణ్ కుమార్

# ప్రజల గొంతు వినిపించడానికి నన్ను గెలిపించండి : వేపాడ చిరంజీవిరావు



ప్రజల గొంతు ప్రభుత్వానికి వినిపించడానికి నన్ను అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు కోరారు. అరకు నియోజకవర్గం ఆరకు వేలి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందమూరి తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు అనంతరం వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ ప్రజల గొంతు ప్రభుత్వానికి వినిపించడానికి నన్ను అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలించాలని గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయునిగా పనిచేసిన అనుభవం ఉందని గిరిజన ప్రాంతంలో సమస్యలు కళ్ళారా చూశానని గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలు పైకి వినిపించడానికి ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ గ్రామాలలో ఓటుపై అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆరు మండలాల ఓటర్స్ ను ఏకం చేయాలని గ్రామస్థాయిలో ఉన్న పట్టభద్రులను గుర్తించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసే విధంగా అవగాహన కల్పించి అత్యధిక మెజారిటీతో విజయం సాధించే విధంగా ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. రాజు, సివేరి దోన్నుదొర,అరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.

# విసీ అంటే అర్థం తెలుసా ? : ఏఎస్ రామకృష్ణ

రహస్యంగా ఏయు వీసీ ప్రసాద్‌రెడ్డితో పాటు పలువురు వైసీపీ పార్టీ నేతలు సమావేశం అవ్వడం దారుణమని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ అన్నారు. మా అభ్యర్థిని గెలిపించాలని కాలేజ్ నిర్వాహకులకు ప్రసాద్ రెడ్డి చెప్పడం ఎంతో హీనమైన పరిస్థితి అని. విసీ అంటే ఓ విశ్వవిద్యాలయానికి పరిపాలకుడని, నేను ఏ యూ లోనే చదువుకున్న ఎంతో మంది వీసీలు బాగా పరిపాలన చేశారుకానీ నీలాంటి వీసీని చూడలేదని, ఈ వీసీ ఎయు ను వైసీపీ కార్యాలయంగా మార్చారు. అనపర్తి లో చంద్రబాబును అడ్డు కుంటారా అంటూ ఆయన మండిపడ్డారు.

టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రసాద్ రెడ్డి రిజిస్టర్ కృష్ణ మోహన్ ఇద్దరు కాలేజ్ యాజమాన్యాలతో సమావేశం పెట్టడం టీడీపీ ఖండిస్తుందని ఆయన అన్నారు. అధికార దుర్వినియోగం పాల్పడుతున్నారని. వెంటనే వీరిని పదవుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ, గతంలో ఏ వీసీ అయ్యినా ఇలాంటి వ్యవహారాలు నడిపారా. ఏ యూ ను భ్రష్టు పట్టించారు. దీనిపై గవర్నర్‌కు , ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

నజీర్ మాట్లాడుతూ..

ఎయు వీసీ పనిమాలిన వ్యక్తి. మీరే వీసీ పదవికి రాజీనామా చేసి పార్టీ లోకి చేరచ్చుగా.. సుధాకర్ నేను ఒడిపోతా టీడీపీ అభ్యర్థి గెలుస్తాడు అంటూ ఉంటే మీరు ఎందుకు సుధాకర్‌ని పెట్టారు. ప్రసాద్ రెడ్డి మా ప్రభుత్వం వస్తే నీకు సినిమా చూపిస్తాం. ప్రసాద్ రెడ్డి వైసీపీకి బ్రోకర్. వీసీ దొడ్డి దారిన పోయావు అంటే నీ బ్రతుకు ఏమిటి. కలెక్టర్ దీనిపై స్పదించి విచారణ చేయాలి. నిఘా వ్యవస్థ ఉందా ?

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా. నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# విసీ ప్రసాద్‌రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలి

టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. వి. ప్రణవ్ గోపాల్



ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఆంధ్ర యూనివర్సిటీ విసీ ప్రసాద్ రెడ్డిని తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించి, అరెస్టు చేయాలని టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. వి. ప్రణవ్ గోపాల్ డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండగా వైసీపీకి అనుకూలంగా ఓటు వేయాలని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకురావడం నిబంధనల ఉల్లంఘనే కారణం. గతంలో ఎలక్షన్ కమిషనర్ ఏయూవీసీ పై విచారణ చేయమని విశాఖపట్నం కలెక్టర్ ను ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలను వైసీపీకి అనుకూలంగా ఓటు వేయమని బెదిరించిన వీసీని తక్షణమే అరెస్టు చేయాలి. ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలవడానికి ఎన్ని అడ్డదారులు తొక్కాలో అన్ని అడ్డదారులను త్రొక్కి వైసిపి ఎన్నికలలో గెలవాలనుకుంటుంది. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ప్రభుత్వ అధికారి అయిన ఏయు వి.సి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం సుప్రీం కోర్టు నిబంధనలను.ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించడమే. ఏయూవీసీ పై ఎన్నికల కమిషన్. గవర్నర్ చర్యలు తీసుకోవాలి. ప్రసాద్ రెడ్డి ని (హ్యాబిట్యువల్ అఫెండర్) నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తిగా ప్రకటించాలి.



భామినిమండలం, భామిని, బురుజోల, బిల్లుమడ,పంచాయతీలలో ఎంఎల్సీ ఎన్నికలుకు మన అభ్యర్థి వేపాడ. చిరంజీవిరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మేధావి వర్గం, విద్యావంతులతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు బోగాపురపు. రవినాయుడు. క్లస్టర్ ఇంచార్జ్‌లు. మండల తెలుగు యువత,సర్పంచ్‌ల అధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది.



ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ.వేపాడ చిరంజీవి రావు "పాడేరు"నియోజకవర్గము పరిచయ కార్యక్రమంలో కెఎస్ఎన్ఎస్ రాజు .మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి. మాజీ ఎమ్మెల్యే పాడేరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుగ్లక్ పాలనను తలపిస్తున్న జగన్ పాలన

రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి పాలన తుగ్లక్ పాలనను తలపించే విధంగా ఉందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల రాష్ట్రంలోని ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 13వ డివిజన్ తెదేపా బూత్ కన్వీనర్లతో జే.డి. నగర్లోని డివిజన్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సమావేశం నిర్వహించారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం వై.శంకరరావు రూ.25 వేలువ చేసే నూడిల్స్ బండి. వై. అప్పలనరసమ్మకు రూ. 15 వేలు విలువ చేసే తోపుడు బండిని



ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో ఉచితంగా అందచేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



చంద్రబాబు అనపర్తి పర్యటనను అడ్డుకోవడం దారుణం. ప్రజలలో వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక చౌకబారు పనులు చేస్తున్నారు. రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నారు.

-బి దీపక్‌రెడ్డి, టిడిపి ఎమ్మెల్సీ

# అనపర్తిలో చంద్రబాబును అడ్డుకోవడం పిరికిపందచర్య : మాజీమంత్రి గొల్లపల్లి



అనపర్తిలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షో కార్యక్రమాన్ని అడ్డుకోవడం పిరికిబంధ చర్య అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. శంకరగుప్తం మూడు రోడ్ల కూడలి లో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా మూడవ రోజు అనపర్తి విచ్చేసిన చంద్రబాబు నాయుడుని అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని. సమావేశం నిర్వహించుకోవటానికి పర్మిషన్ ఉన్నప్పటికీ. సజావుగా సాగుతున్న పర్యటనను పాడు చెయ్యాలనే దురుద్దేశ్యంతో కావాలని పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం దుర్మార్గం చేసిందన్నారు. ప్రజలలో చంద్రబాబు నాయుడుకి వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక కావాలని ప్రభుత్వమే ఇటువంటి చౌకబారు పనులు చేస్తుందని అన్నారు. కొంతమంది పోలీసులు వైస్సార్సీపీ కార్యకర్తలుగా మరిపోయారని. అధికారం అనేది ప్రజాస్వామ్యం లో శాశ్వతం కాదని. రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న వైస్సార్సీపీ ప్రభుత్వం గాని. కొంతమంది పోలీస్ వారు కానీ భవిష్యత్తు లో తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపాక అనంద్ కుమార్. ఎంపీటీసీ ఆచంట మణిక్యం. మాజీ సర్పంచ్ ఉల్లూరి బాల సుందర గోపాలరావు. అడబాల యుగంధర్. ముప్పర్తి నాని. సాగిరెడ్డి బాబులు. పిండి సత్యనారాయణ. దొడ్డా సుబ్బారావు. సిరిగినీడి చిన్న. రాపాక మల్లికార్జున. రేకపల్లి సీతారాముడు. మైనం వెంకటస్వామి. తాడి మోహన్ బాబు. మంద బాబురావు. గాడి సీతారామరాజు. చెవ్వాకుల అబ్బులు. అడబాల జగన్నాదరావు. అడబాల శ్రీనివాసరావు. చెవ్వాకుల మరిణి. నల్లి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అవినీతి బాగోతం ప్రతివారం సీరియల్‌గా విడుదల చేస్తా : జ్యోతుల నెహ్రూ



స్థానిక రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి వారం ఎమ్మెల్యే అవినీతిపై సీరియల్ గా మీడియా ముందుకు వస్తానని ఆయన అన్నారు. బినామీ పేర్లతో మామిడాడ సొసైటీలో లోన్లు తెచ్చాడని ఇప్పటికే అనేకమంది తమ డబ్బుల కోసం ఇంటి చుట్టూ తిరుగుతూ ఉంటారని తెలియజేశారు. ఇంకా జగ్గంపేట ఎమ్మెల్యే చంటిబాబు గండే పల్లి మండలం రామేశ్వరం పేటలో గల గుల్లమెట్ట కొండను 154 ఎకరాల ఎర్ర మట్టి తోలుకుని ఎకరాకు పది లక్షలు చొప్పున ఆయన అనుచరుగణం దోచుకున్నారని వీటిపై నీకు దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా పర్యటన 15, 16 తేదీలలో సవ్యంగా సాగింది. ఆ పర్యటనకు వస్తున్న జన స్పందన చూసి ఓర్వలేక పోలీసులు సహాయంతో పర్యటన అడ్డుకోవడం ఈ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలకు దర్శనమని అన్నారు. ఎక్కడ కొద్ది మందిపైనే కేసులు పెట్టడం కాదు వేలాదిమంది ఆ పర్యటనకు వచ్చారని ఈ ప్రభుత్వనికీ నిజంగా దమ్ముంటే అందరిమీద కేసులు పెట్టండని అన్నారు. 1991లో నేను సొసైటీ ప్రెసిడెంట్‌గా ఉండేవాడిని అప్పుడు నాకు టిడిపి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో ఆ పదవి జ్యోతుల రామస్వామికి ఇచ్చామని ఆ సొసైటీ పదవి అడ్డుపెట్టుకుని 54 ఎకరాలు భూములు కొన్నాడని 90 లక్షల రూపాయలు గోల్ మాల్ చేశాడని అన్నారు. అంతేకాదు నువ్వు ముఖాముఖి చర్చికి వస్తానని డిమాండ్ చేసావ్ దానికి కూడా నేను సిద్ధమేని జ్యోతుల నెహ్రూ సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం. కోర్పు సాయి తేజ. అడపా భరత్ కుమార్.చదరం చంటిబాబు. కన్నబాబు. మంగ రౌతు రామకృష్ణ. జీను మణి బాబు. వీరం రెడ్డి కాశి బాబు. పిలా మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా. నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# బీసీలు జగన్ ప్రభుత్వాన్ని నమ్మరు : కొల్లు రవీంద్ర



తలకిందులుగా తపస్సు చేసినా జగన్ రెడ్డిని బీసీలు నమ్మబోరు కోట్ల మంది బీసీల్ని అణగదొక్కి. నలుగురికి పదవులివ్వడం ఉద్ధరించడమా అని పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర విమర్శించారు. బీసీలకు రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో దక్కిన 34 శాతం రిజర్వేషన్లను కుదించి 16,800 మందికి పదవులు రాకుండా చేసిన జగన్ రెడ్డికి బీసీల గురించి మాట్లాడే అర్హత ఎంత మాత్రమూ లేదు. బీసీల అభ్యున్నతి కోసం ఖర్చు చేయాల్సిన రూ.34 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధుల్ని మళ్లించారు. 8 వేల ఎకరాల బీసీల అసైన్డ్ భూముల్ని బలవంతంగా లాక్కున్నారు. సుమారు 26 మంది బీసీ నేతల్ని అత్యంత కిరాతకంగా హత్యలు చేశారు. వందల మందిపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. వేలాది మందిపై దాడులకు పాల్పడ్డారు. బీసీలను ఆర్థికంగా. సామాజికంగా వృద్ధి చెందేలా చేసే 30కి పైగా అభివృద్ధి పథకాలను నిలిపివేశారు. చేతి వృత్తుల వారికి చేదోడుగా నిలిచే ఆదరణ పథకాన్ని దూరం చేశారు.ఎన్ని రాజకీయ కుయుక్తులు పన్నినా. తలకిందులుగా తపస్సు చేసినా. పదవులివ్వడం కాదు పొర్లు దండాలు పెట్టినా బీసీలు జగన్ రెడ్డీ నిన్ను నమ్మేది లేదు. మళ్లీ ఓటేసేది లేదు.




రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండలపార్టీ అధ్యక్షులు. క్లస్టర్. యూనిట్ ఇన్ ఛార్జ్‌లు. ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శుక్రవారం 24వ తేదీన ఏలూరు లో జోన్-2 సమావేశంలో పాల్గొనుట పై చర్చించారు. ఈ సమావేశంలో రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతిఒకారు కృషి చేయాలని - పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలైన ఇదేం- ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పూర్తి చేయాలని కోరారు. అంతకు ముందు చిన్న వయస్సులోనే అకాల మరణం పొందిన నందమూరి తారకరత్నకు నివాళులర్పించారు.



టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గం కమలాపురం మున్సిపాలిటీ పరిధిలో 8 వ వార్డు లో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటి ఇంటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కమలాపురం ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని. పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించి. పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612 కి మిస్డ్ కాల్ ఇవ్వమని కోరారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



గన్నవరం టిడిపి కార్యాలయంపై వైసిపి మూకల దాడి అమానుషం. ఈ ఘటనలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం మరింత దారుణమైన విషయం.

– గద్దె రామ్మోహన్‌రావు



## అధికారుల తీరుకు నిరసన

నందిగామ టౌన్ చేపల మార్కెట్, రామన్నపేట రోడ్డు నందు భారీ వృక్షాలను తొలగించడాన్ని ఖండిస్తూ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య టిడిపి నేతలతో నిరసన తెలియజేసారు. కమీషనర్ ఇంతటి భారీ అవినీతికి శ్రీకారం మీతోనే మొదలయ్యింది. కమీషనర్ గారే స్వయానా పత్రిక ముఖంగా ఒక ప్రకటన చేశారు. పదుల సంఖ్యలో కాదు వందల సంఖ్యలో చెట్లను నరికివేశారు. స్వయాన కమిషనర్ చెబుతున్నారు 311 చెట్లని. సిగ్గుందా చెప్పడానికి? వాళ్లే ప్రకటనలో తెలియజేశారు. 311 చెట్లు కేవలం 1,16,000 ఖరీదా? ఒక గృహిణి,సాధారణ మహిళ నర్సరీకి వెళ్లి ఒక మొక్క కొనాలంటే 150 నుంచి 200 రూపాయల పైబడి అవుతుంది.30 సంవత్సరాల చెట్లు టన్నులకొద్దీ బరువు కలిగిన ఈ చెట్లు 300 రూపాయలకు ఎలా ఇచ్చారు సిగ్గుందా? భారీ అవినీతి కళ్ళముందే కనబడుతుంది.దానికి ప్రత్యక్ష సాక్ష్యం మున్సిపల్ కమిషనర్ గారు విడుదల చేసిన ప్రకటన. ఒక సైకిల్ పై పుల్లలు తీసుకుని వెళ్తే 500 రూపాయలు అవుతుంది అదే ఆటోలో వేసుకుని వెళ్తే 2000 పై మాటే. ఇటువంటి చెట్టు దాదాపు 50 వేల రూపాయలు ఖరీదు అవుతుంది. ఇలాంటివి వందకు పైగా చెట్లను కొట్టేశారు. వసూల్ బ్రదర్స్ అవినీతి దాహానికి అధికారులు బలవుతున్నారు అని అన్నారు.



## అక్రమ ఇసుక తవ్వకాలపై విచారణ జరిపించాలి

మోపిదేవి మండలం ఉత్తర చిరువోలులంక కృష్ణానదిలో ఇటీవల అనుమతి లేకుండా జరిగిన ఇసుక, బుసక అక్రమ తవ్వకాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్పందనలో తహసిల్దారుకు ఈ మేరకు ఫిర్యాదు సమర్పించారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి మాట్లాడుతూ సిఆర్జెడ్ పరిధిలోని ఉత్తర చిరువోలులంకలో ఇసుక, బుసక అక్రమ తవ్వకాలు జరిగాయని సంబంధిత ఆర్సి శాఖ అధికారులు గుర్తించి, వ్రాతపూర్వకంగా తహసిల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేసి నెల రోజులు దాటినా ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. లే -ఔట్ల మెరక, ప్రభుత్వ భవనాల నిర్మాణ మెరక అవసరాలకు అంచనాల్లోనే లెవలింగ్ కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నా, ఇంకా ప్రకృతి వనరులు దోచుకోవడం, దానిపై చర్యలు లేకపోవడం అధికారుల పాత్రపై అనుమానాలు వస్తున్నాయన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## ఆసుపత్రి ఓపీ చీటీలపై మీ బొమ్మలేంటి ?

టిడిపి నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా ఆగ్రహం



ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీ లోని 6వ డివిజన్ లో జరిగిన "ఇదేం ఖర్మ... మన రాష్ట్రానికి" కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు పాల్గొని ప్రసంగిచారు. ఆసుపత్రి ఓపి చీటీలు, లాబ్ రిపోర్టులపై కూడా మీ బొమ్మలు ఏంటి జగన్ రెడ్డి ? ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. మీ స్టిక్కర్లు ... బొమ్మలు ప్రజాగ్రహం నుండి మిమ్మల్ని కాపాడలేవు అంటూ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. సెల్ ఫోన్ లకే కాదు మీ మొఖాలకు కూడా జగన్ రెడ్డి ఫోటోలు అతికించుకోండి. సర్వేరాళ్లు, పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ రెడ్డి బొమ్మలేసుకున్నారు. విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలు, నోట్ బుక్కులే కాదు.. జనన మరణ పత్రాలపై కూడా ఫోటోలు వేసుకున్నారు. ఆసుపత్రి ఓపి చీటీలు లాబ్ రిపోర్టులపై మీ బొమ్మలు ఏంటి జగన్ రెడ్డి ? కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ అవినీతిపై విచారణ జరుగుతుంటే బదిలీ చేసి బయటికి పంపించారు. కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ అక్రమ తవ్వకాలపై విచారణ జరుగుతుంటే తహశీల్దార్ ను బదిలీ చేసి పంపించారు. రైతుల ధాన్యం లక్షల బస్తాలు దోచేసిన కనకదుర్గ రైస్ మిల్ యాజమాన్యం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కోట్ల రూపాయల కుంభకోణం వెనుక ఉన్న మీ సన్నిహితుడు, మంత్రి, శాసనసభ్యుల అవినీతిపై రైతులకు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి.



## అగ్నిప్రమాద బాధితుల్ని ఆదుకోవాలి

వినుకొండ మండలంలోని శివాపురం గ్రామం ఎస్సీ కాలనీలో రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంబంధించి సర్వం కోల్పోయి కట్టుపట్టలతో మిగిలిన మంద ఏలియా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామాన్ని సందర్శించిన ఆయన మంద ఏలియా కుటుంబాన్ని పరామర్శించి,శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు జీ.వి ఆంజనేయులు చేతుల మీదుగా ఆర్థిక సహాయం, పంట సామాగ్రి, దుస్తులు, బియ్యం పంపిణీ చేశారు.



మాకినేని బసవపునయ్య విజ్ఞాన కేంద్రంలో జీవో నెం.1 రద్దుకై రాష్ట్రవ్యాప్త సదస్సులో పాల్గొని మాట్లాడుతున్న శాసనసభ్యులు గద్దె రామమోహన్.

## రామచంద్రాపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఏ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామ పంచాయతీ కోమటికుంట గ్రామం లో తెదేపా నాయకులతో కలిసి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ శావల దేవదత్ పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు, శ్రీ గడ్డి కృష్ణారెడ్డి, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి గ్రామం లో ఉన్న ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ఇదేం కర్మ కరపత్రాలు పంచుతూ ప్రజా సమస్యల మీద ప్రజాభిప్రాయం సేకరణ చేశారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలు దేవదత్ దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇళ్లలో వాడుకున్న నీరు మరియు వర్షం పడినప్పుడల్లా ఇళ్ల ముందు నీరు చేరుతుంది అని అన్నారు. అర్హత ఉన్నా కానీ కాలనీ ఇల్లు మంజూరు చేయడం లేదని అని తెలియజేశారు. గ్రామం లో సరైన రోడ్డు లేక నడవడానికి చాలా ఇబ్బంది పడుతున్నామని తెలియజేశారు. మంచినీటి కొరత ఉన్నా గానీ ఈ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలియజేశారు. అలాగే ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉన్నదని దాని వలన కిడ్నీ సమస్యలు వస్తున్నాయని దేవదత్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, పిన్నమనేని శ్రీనివాసరావు (అబ్బు), బాణవతు భీమా, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఏలియా బాబు, భరోతు పిక్లా నాయక్, భీమాల నాగేశ్వరరావు, సాదం నరసింహ, అభిమానులుచ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే అక్రమ కేసులు పెడుతున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీని ఓడించక పోతే జగన్ అందరిని రోడ్డు మీదకి తీసుకువస్తాడు.

– ముత్తుముల అశోక్ రెడ్డి, గిద్దలూరు టీడిపి ఇంచార్జి

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి



ఉపాధ్యాయులు అందరూ మార్చి 13 వ జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అభ్యర్ధించారు. ఎమ్మెల్సీ క్యాంపెనింగ్‌లో భాగంగా నెల్లూరు నగరంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే రోజు అని. విద్యావంతులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఓటరును పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల దోషులుగా చిత్రకరించే ప్రయత్నం జరుగుతుందని, ఇప్పటికీ విద్యారంగంలో టెక్నాలజీ 20 నుండి 25 మాత్రమే ఉపయోగిస్తున్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెద్ద ఎత్తున పెరిగింది.అధికారంలోకి రాగానే 2.50 లక్షల ఉద్యోగాలు ఇస్తా అంటే లక్షలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకున్నారు. వల్ల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా ఉంది. చంద్ర బాబు డి సెంట్రలైస్ విధానం అవలం బించారు. చంద్రబాబు హయాంలో రామాయపట్నం పోర్టులో పెద్ద సంఖ్యలో విదేశీ తీసుకొచ్చారు. కియా మోటార్ ని విమర్శించిన వైసీపీ నేతలు ఇప్పుడు అదే కియా పరిశ్రమ వల్ల 2వేల ఎనిమిది వందల కోట్ల ఆదాయం వస్తుంది ప్రభుత్వానికి. అమరావతి కి కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సహాయ, సహకారం లేకపోయినా 33 వేల ఎకరాలు సేకరించిన ఘనత చంద్రబాబుది. కర్ణాటక తో పోల్చితే ఏపీ లో 12 రూపాయలు ఎక్కువ ఉంది. సీఎం స్థానంలో వుండే వ్యక్తి తీసుకునే తప్పుడు నిర్ణయాల వల్ల రాష్ట్రం పెద్దఎత్తున నష్టపోతున్నది. చంద్రబాబు ప్రభుత్వం లో 1 తేదీనే జీతాలు వచ్చేది ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. చదువుకున్న విద్యావంతులు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయక పోతే ఈ రాష్ట్రం రావణ కాష్టంల మారుతుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే అక్రమ కేసులు పెడుతున్నారు. టీచర్లు కు జీతాలు తగ్గించి వాళ్ళని వాలంటరి రిటైర్మెంట్ తీసుకొనేలా ప్రభుత్వం చర్యలు ఉండబోతున్నాయి. సీఎం ఉపాధ్యాయ సంఘాలకు అపా యింట్ ఇవ్వడం లేదు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీని ఓడించక పోతే జగన్ అందరిని రోడ్డుమీదకి తీసుకువస్తాడు. మొదటి ప్రాధాన్యత ఓటు మాత్రమే వేయండి. ఎట్టి పరిస్థితుల్లో 2వ ప్రాధాన్యత ఓటు వేయకండి. ఈ కార్యక్రమంలో టి ఎన్. యూ. ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామశెట్టి వెంకటేశ్వర్లు. ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. తెలుగునాడు ఉపాధ్యా య సంఘం నాయకులు కంచర్ల శ్రీకాంత్ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.

## వాకాడులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



వాకాడు మండలం దుగరాజ పట్నం పంచాయితీ నందు మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం క్లస్టర్ ఇంచార్జి, మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధు సూదన రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది . ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, యూనిట్ ఇంచార్జి దోసకాయల కృష్ణమూర్తి , బూత్ కన్వీనర్ రాజశేఖర్ ,రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి కోట శ్రీనివాసులు, పార్లమెంట్ రైతు విభాగం ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి,పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి కుంచం దయాకర్, పార్లమెంట్ యస్సీ సెల్ అధికార ప్రతినిధి తీపలపూడి రమణయ్య, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతా రెడ్డి, పార్లమెంట్ మత్స్య కార విభాగం ఉపాధ్యక్షులు మామిడి గోవిందయ్య,నియోజక వర్గం రైతు కార్యదర్శి సుధాకర్ రెడ్డి ,మండల పార్టీ ఉపాధ్యక్షులు అన్నమేటి చంద్రయ్య, మండల యువత కార్యదర్శి కృష్ణయ్య మండల పార్టీ రైతు అద్యక్షులు వేణు నాయుడు, నెల్లిపూడి బూత్ కన్వీనర్ పోలయ్య, ఎమ్మెల్సీ మండల ఇంచార్జి మనోహర్ గోవిందు, నెల్లిపూడి నారాయణ కార్యకర్తలు అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## బూత్ కమిటీ సభ్యుల కార్యాచరణపై సూచనలు



పొదిలి పట్టణంలోని టీడిపి కార్యాలయంలో 1 నుండి 5 వార్డులకు సంబంధించిన బూత్‌లకు, బూత్ కమిటీ సభ్యులను నియమించి భవిష్యత్తులో ఏ విధంగా పనిచెయ్యాలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పలు సూచనలు చేశారు. అలాగే వచ్చే నెలలో జరిగే తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్టీ నాయకులు ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్‌ను పర్సనల్ గా కలసి ఓటు అభ్యర్థించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, వార్డులకు సంబంధించి వార్డు నాయకులు పాల్గొన్నారు.

## వెంకటగిరిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి పట్టణంలోని 4వ వార్డ్, బొప్పాపురం సాలి కాలనీ లో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జి కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ఇదేమి కర్మ కార్యక్రమంపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రజలు అనేక సమస్యల పై మాట్లాడినారు. ఈ కార్యక్రమంలోని టౌన్ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్, నియోజకవర్గ అనుబంధ కమిటీ, టౌన్ కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, పార్లమెంట్ అనుబంధ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, ఐటీడీపీ, యువత నాయకులు,అన్ని వార్డుల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



నెల్లూరు సిటీలో 47వ డివిజన్ లో గుప్తా పార్కు సెంటర్ లో సినీ నటుడు నందమూరి తారకరత్న చిత్రపటానికి నగర టీడిపి అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు. స్థానిక మాజి కౌన్సిలర్ ధర్మవరం సుజాతరావు , టీడీపి నాయకులు , కార్యకర్తలతో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ అధికారం చేపట్టిన మూడున్నరేళ్లలో రాష్ట్రంలో ప్రజా స్వామ్యం అంతరించిపోయింది. చంద్రబాబు, లోకేశ్‌పై తప్పుడు కేసులు ఉపసంహరించుకోకుంటే ప్రజలు తిరగబడతారు.

- కడప పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ గారి సూచనల మేరకు ధర్మవరం పట్టణ చేనేత అనుబంధ విభాగాలు చేనేత సమస్యలపై చర్చించడానికి ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేడు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గత 4 సంవత్సరములుగా ధర్మవరం నియోజకవర్గంలో చేనేత రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేత రంగాలకు ఇచ్చే పట్టు సబ్సిడీ, ప్రోత్సాహకాలు కావచ్చు ఆదరణ లాంటి పథకాలు కావచ్చు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు తదితర పథకాలు అన్నింటిని వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్వీర్యం చేసి రద్దు చేయడం జరిగింది.అదేవిధంగా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతలు ప్రధానంగా వాడే ముడిపట్టు ధరలు అంతకంతకు ఏటేటా అమాంతంగా 100% పైబడి పెరగడం చేనేతలు తయారుచేసిన చీరలకు మార్కెట్లో సరైన గిట్టుబాటు ధర లభించకపోవడం నేతన్న పెట్టుబడి నిధి కింద బ్యాంకుల ద్వారా,ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా చేసిన అప్పులు సకాలంలో చెల్లించలేక ఆత్మగౌరవం కాపాడుకోవడం కోసం నేతన్నలు ఆకలి చావులకు,ఆత్మహత్యకు పాల్పడుతున్నారని సమావేశం అభిప్రాయపడింది.



### తారకరత్నకు కంచర్ల శ్రీకాంత్ నివాళులు

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హైదరాబాదులో ఫిలిం ఛాంబర్ నందు సినీ నటుడు నందమూరి తారకరత్న పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. గత నెల 27వ తారీఖున గుండెపోటు గురైన తారకరత్న బెంగ ళూరులో చికిత్స పొందుతూ ఈనెల 18 న మృతి చెందాడు.

# లోకేష్ యువగళం పాదయాత్ర ఏర్పాట్లపై సమావేశం



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర వచ్చే నెలలో శ్రీ సత్య సాయి జిల్లా, కదిరి నియో జకవర్గం తర్వాత ధర్మవరం నియోజకవర్గంలో ప్రవేశిస్తున్న సందర్భంగా పాదయాత్ర నిర్వహణపై తాడిమర్రి మండలం, రామాపురం పంచాయతీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నందమూరి తారకరత్న గారి అకాల మరణా నికి చింతిస్తూ స్థానిక మండల నాయకుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ నివాళులర్పించారు.

# కుంగిన గోరుకల్లు జలాశయం కట్టల పరిశీలన



పాణ్యం మండలం గోరుకల్లు జలాశయం లో భారీగా కట్ట కుంగిపోయి.కోతకు గురవుతున్న కట్ట భాగంని గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులు పరిశీలించారు. ఈ సందర్భంగా గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ పెద్ద గుంతలతో ప్రమాదంగా గోరుకల్లు జలాశయం కట్ట మారిందని అని, గోరుకల్లు కట్ట ఎప్పుడు తెగుతుందో అని స్థానిక గ్రామ ప్రజలు భయబ్రాంతులకు గురి అవుతున్నారు తెలుపడం జరిగింది. గోరుకల్లు జలాశయం పూర్తిస్థాయి నీటి సమర్థం 12.44 టియంసిలు.ప్రస్తుతం 9 టియంసిలు ఉంది కావున కర్నూలు.కడప. చిత్తూరు.జిల్లాలకు త్రాగు కి సాగుకి గోరుకల్లు జలాశయం నీరు ఉపయోగపడుతున్నాయి అని గత టీడీపీ ప్రభుత్వం లో జలాశయం పనులు పూర్తి చేయడం జరిగింది అని వైసీపీ ప్రభుత్వం లో కొంత మిగిలిన పనులు కూడా చేయలేక పోవడం నిజంగా దారుణం అని.ఈ కట్ట తెగుతే గోరుకల్లు మరి చాలా గ్రామాలు ముంపుకు గురవుతాయి అని మండిపడ్డారు. త్వరగా అధికారులు మరమ్మత్తులు జరపాలని డిమాండ్ చేశారు. గౌరు వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం లో 90 శాతం పనులు పూర్తి అయ్యాయి

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



### ప్రతి పేదవాడి కడుపు నింపుతాం

ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు 30 వ రోజు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నాక్యాంటీన్ ద్వారా పేదలకు ఉచిత భోజన సదుపాయాన్ని అందించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న వైసీపీ ప్రభుత్వం పేదవాడి కడుపుకు పట్టెడన్నం పెట్టడానికి చేతులు రావడంలేదని టిడిపి నాయకులు విమర్శించారు.



### ఓటరు ధృవీకరణపై శిక్షణ శిబిరం

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు టీడిపి కార్యాలయం బాలాజీ నగర్ మడకశిరలో మున్సిపాలిటీ టిడిపి క్లస్టర్, యూనిట్,బూత్ ఇన్చార్జ్ లకు ఓటర్ ధ్రువీకరణ ఇంటింటికి ఓటర్ మ్యాపింగ్‌పై పార్టీ కేంద్ర రాష్ట్ర కార్యాలయం మంగళగిరిలో శిక్షణ పొందిన ట్రైనర్ వెంకటరమణచే శిక్షణను ఇవ్వడం జరిగింది.



తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ప్రచారం లో భాగంగా ఒంగోలు నందు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌ని కలిసి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించాలని అభ్యర్థించిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.



రాప్తాడు నియోజకవర్గ ముఖ్య నాయకులతో అనంతపురంలోని వ్యక్తిగత కార్యాలయంలో సమావేశమైన పరిటాల సునీత.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



బావ అంటూ ఆప్యాయంగా పిలిచే ఆ గొంతు ఇక నాకు వినిపించదు. నేనున్నానంటూ నా వెంట నడిచిన ఆ అడుగుల చప్పుడు ఆగిపోయింది. తారకరత్న మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది. తెలుగుదేశం పార్టీకి తీరని లోటు.
- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## ఇలాంటి సమయంలో లక్ష్మీపార్వతి రాజకీయాలు చేయడం సిగ్గుచేటు



నందమూరి కుటుంబం పుట్టెడు దుఖంలో ఉందని ఇలాంటి సమయంలో రాజకీయాలు చేయడం సిగ్గుచేటని టిడిపి నేత దుర్గాసి కోటేశ్వరరావు అన్నారు. విజయనగరంలో ఆయన మాట్లాడుతూ నందమూరి కుటుంబం తారకరత్న మృతి చెంది రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం కుటుంబసభ్యులు బాధపడుతుంటే ఇలాంటి సమయంలో ఓదార్చడం మానేసి లక్ష్మీపార్వతి ఇలాంటి విషయాలు కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు. మానవత్వం లేకుండా ఎంతసేపు రాజకీయాల కోసం నందమూరి ఫ్యామిలీని వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ వీరంతా ఒకే కుటుంబం అని అలాంటి కుటుంబంపై అసభ్యంగా మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు.

## 28వ రోజు పలమనేరులో అన్నా క్యాంటీన్ ద్వారా ఉచిత భోజనం పంపిణీ



చిత్తూరు జిల్లా పలమనేరులో 28వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు ఉచిత భోజనం పంపిణీ చేశారు. స్థానిక మార్కెట్ కమిటీ వద్ద మాజీమంత్రి అమరనాథ రెడ్డి ప్రారంభించిన అన్నా క్యాంటీన్ దాతల సహకారంతో పేదలకు ప్రతిరోజు మధ్యాహ్నం ఉచిత భోజనం పంపిణీ చేస్తున్నారు. సోమవారం గంగవరం మండలం తెలుగు యువత అధ్యక్షుడు గిరిధర్ గోపాల్ కుమార్తె చేర్విష్య పుట్టినరోజు సందర్భంగా భోజన ఏర్పాట్లు చేశారు.

## నిరుపేద టిడిపి కార్యకర్త కుటుంబానికి చేయూత



శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త జమ్మన్న ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబానికి సోమవారం శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి అండగా నిలవడంతో పాటు వారి కుటుంబానికీ 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సుధాకర్ రెడ్డి, తెలుగు యువత శ్రీనాథ్ నాయుడు, టీఎస్టీయూసీ బాబయ్య, సింహాద్రి, సుంకన్న, లాలు స్వామి, అంజి, చిన్న హుస్సేన్ , రవితేజ మరియు టీడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు: అనిత



వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని, ప్రతిరోజు రాష్ట్రంలో ఏదో ఒకచోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని టీడీపీ తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మండిపడ్డారు. కోనసీమజిల్లా చిర్రయానాంలో బాలికపై సామూహిక అత్యాచారం ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిలో నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు ఉండటంతో విషయాన్ని కప్పిపుచ్చి డబ్బుతో నిందితులను కాపాడేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారన్నారు. అయితే విషయం బయటకు పొక్కడంతో పదిరోజుల తర్వాత పోలీ సులు కేసు పెట్టారన్నారు. ఈ ఘటనను పై అధికారు లకు తెలియపర్చకుండా దాచిపెట్టిన గ్రామ మహిళా పోలీసు, గ్రామ సెక్రటరీ, వీఆర్వో, వీఆర్ఏలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తాడేపల్లిలో సీఎం నివాసం దగ్గర మహిళపై అఘాయిత్యం జరిగితే ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. లోకేశ్ పాదయాత్రను అడ్డుకోవడంలో పెట్టిన ఆసక్తి మహిళల సంక్షేమం పెడితే బాగుంటుందని ఆమె మండిపడ్డారు.

తమ నాయకుడు చంద్రబాబు, లోకేష్ పర్యటనలను అడ్డుకునే శ్రద్ధ మహిళలపై జరుగుతున్న నేరాలను అదుపుచేసే వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ ఘటనలపై వైసీపీ మహిళా ప్రతినిధులు, మహిళా కమిషన్ చైర్మన్ ఉలకరు, పలకరని అనిత ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, పెచ్చెట్టి విజయలక్ష్మి, బొన్నమండ రామలక్ష్మి, దాసరి జగదీశ్వరి, మోకా పార్వతి, మొండి కమల, మాదే యోగేశ్వరి పాల్గొన్నారు.

## టిడిపి రాయలసీమ జోన్ సభ ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ



కడప: ఈనెల 25న తెలుగుదేశం పార్టీ నిర్వహించ తలపెట్టిన టిడిపి రాయలసీమ జోన్ సమావేశంలో భాగంగా కడప ఎయిర్పోర్ట్ సమీపంలో భారీ స్థాయిలో ప్రాంగణాన్ని సంసిద్ధం చేస్తున్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల అనుసారం డిఎస్పి వెంకట శివారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, ఎస్సై శ్రీనివాసరెడ్డిలు ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలించారు. రాయలసీమలోని 38 నియోజకవర్గాల నుండి తెలుగుదేశం పార్టీ జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జులు, మండల స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున దాదాపు పది వేలకు మంది పైగా ఈ సభకు హాజరవుతారని పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. డిఎస్పి సూచనల మేరకు సభకు హాజరయ్యే వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డికి కొన్ని సూచనలు చేశారు. ఈ మేరకు చంద్రబాబు కాన్వాయ్ లోనికి వచ్చి, వెళ్ళే మార్గాలను కట్టుదిట్టంగా ఉండేవిధంగా కొన్ని మార్పులు చేశారు. ప్రాంగణ ఏర్పాట్లను సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.



## టిడిపి నాయకురాలి మృతికి సంతాపం తెలిపిన నక్కా ఆనందబాబు

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండల పరిధిలోని చినపులివర్రు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యలవర్తి కోటేశ్వరరావు వదిన పిచ్చమ్మ (80) అనారోగ్య సమస్యలతో మరణించారు. ఈ క్రమంలో సోమవారం వారి పార్థివ దేహానికి మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కొల్లూరు మండల, చినపులివర్రు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లిలో "ఇదేం ఖర్మ... మన రాష్ట్రానికి" కార్యక్రమం

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీ లోని 6వ డివిజన్ లో సోమవారం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని ప్రసంగిచారు. ఆసుపత్రి ఓపి చీటీలు, లాబ్ రిపోర్టులపై కూడా మీ బొమ్మలు ఏంటి జగన్ రెడ్డి? ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి. మీ స్టిక్కర్లు, బొమ్మలు ప్రజాగ్రహం నుండి మిమ్మల్ని కాపాడలేవు అంటూ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు.



# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

**1961**



అభిజిత్ వినాయక్ బెనర్జీ జన్మదినం. 2019లో ఆర్థిక శాస్త్రంలో మరి ఇద్దరితో కలిసి నోబెల్ బహుమతి పొందిన భారతీయ-అమెరికన్.

**మన చంద్రన్న**

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



**కుప్పం నుంచి...**

1989 ఎన్నికల్లో కుప్పం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు మన చంద్రన్న

- టి.డి. జనార్థన్

మంగళవారం, 21 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



**కలర్ సినిమా**

తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి పూర్తి నిడివి కలర్ సినిమాగా రూపొందించిన చిత్రం 1963లో అన్న ఎన్.టి.ఆర్ నటించిన "లవకుశ"

- టి.డి. జనార్థన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## ఇసుకపై వైసిపి సర్కార్ అస్తవ్యస్త నిర్ణయాలు

సంస్కరణల పేరుతో సుమారు ఏడాది పాటు ఇసుక సామాన్యులకు అందకుండా నానా తిప్పలు పెట్టిన వైసిపి సర్కార్ ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక రీచ్‌లను గుంప గుత్తుగా ఒక ప్రైవేట్ సంస్థకు ఇచ్చింది. ఆ సంస్థ సుమారు రెండేళ్లపాటు ఇసుక రీచ్‌లను తొలిచేసి వేలకోట్ల రూపాయలను దోపిడీ చేసింది. తర్వాత ప్రతి జిల్లాలో ఒక వైసీపీ నేతకి బాధ్యతను అప్పగించింది. ఇలా కాంట్రాక్టులు తగ్గించుకున్న వైసిపి నేతలు దానిని లాభసాటిగా చేసుకొనేందుకు సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఈ విధంగా సబ్ కాంట్రాక్టులు పొందిన వారు వైసీపీ పెద్దలకు ఏడాదికి భారీ మొత్తంలో నగదు చెల్లించేలా ఒప్పందం చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇక్కడ తెలంగాణ ప్రజాప్రతినిధులతో వైసిపి నేతలకు చిక్కు వచ్చి పడింది. జిల్లాల్లో ఇసుక విక్రయించడం కంటే హైదరాబాద్‌కు తరలిస్తేనే కాసులతో జేబులు నిండుతాయి. అయితే తెలంగాణలోని ఇసుక లారీలు తెలంగాణలోకి ప్రవేశించాలంటే ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు గతంలో వారికి లారీకి రూ.2వేల మామూలు ఉండేది. దానిని ప్రస్తుతం లారీకి నాలుగు నుంచి అయిదు వేలకు పెంచినట్లు సమాచారం. ఇదే కాకుండా పోలీసులు, అధికారులకు మామూలు చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో హైదరాబాద్‌కు ఇసుకను తరలించినా పెద్దగా గిట్టుబాటు కాకపోవడంతో సబ్ కాంట్రాక్టర్లు ఇక ఇసుక రీచ్‌లను నిర్వహించలేమంటూ చేతులు ఎత్తేశారు. ఇది గమనించిన జగన్ సర్కార్ వైసిపి ఎమ్మెల్యేలు అందరికీ ఇసుక రీచ్‌లను ప్రభుత్వం పెంచేసింది. దీనికి గాను వీరంతా వైసిపి పెద్దలకు కోట్ల రూపాయలు ముట్ట చెప్పేలా ఒప్పందం కుదిరినట్టు తెలుస్తోంది. గతంలో ఇసుక రీచ్‌లను బహిరంగ వేలం ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించేవారు. దానివల్ల రాష్ట్ర ఖజానాకు రూ.200 కోట్లు ఆదాయం సమకూరేది. ఆ తర్వాత టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందించాలని, ఆ మేరకు నిబంధనలు మార్చింది. వైసిపి అధికారంలో రాగానే బహిరంగ వేలం విధానానికి స్వస్తి చెప్పి ఉచిత ఇసుకను అటకెక్కించింది. ఒక ప్రైవేట్ సంస్థకు నామమాత్రపు ధరకు తవ్వుకున్నంత తవ్వుకోమని వదిలేసింది. ఆ సంస్థ ఇసుక రీచ్ నుంచి వేలకోట్ల రూపాయలను జేబులో వేసుకొని వైసిపి పెద్దలను బాగానే సంతృప్తి పరిచారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు సామాన్య ప్రజలకు ఇసుక అందకుండా చేసి వారిపై పెనుభారం మోపారు. వైసిపి అస్త, వ్యస్త నిర్ణయాలతో రాష్ట్రంలో భవన నిర్మాణరంగం పూర్తిగా కుదేలైంది. పనులు లేక భవన నిర్మాణ కార్మికులు లక్షలాదిమంది జీవనోపాధి కోల్పోయారు. ఇవేమీ వైసిపి సర్కార్ కు పట్టవు కదా. ప్రజల కష్టాలతో సంబంధం లేనట్టు వైసిపి సర్కార్ వ్యవహరించడం దారుణంగా చెప్పుకోవాలి. ఇలా ప్రతి రంగంలోనూ ప్రజలను అసంతృప్తి పరిచిన జగన్ సర్కార్ తీవ్ర వ్యతిరేకత ని మూటగట్టుకుంటున్నది. దీనివల్ల ప్రజల్లో ఏర్పడడం ప్రతికూలతను వైసీపీ సర్కార్ అంచనా వేయలేకపోతున్నది.

## అస్థిరత్వ వాతావరణంలోనూ నిలదొక్కుకున్న స్టాక్ మార్కెట్




చెరుకూరి కుటుంబరావు

ప్రపంచం కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లు పెంచుతాయని, ద్రవ్యోల్బణం మరింతగా పెరిగే సూచనలు ఉన్నాయని, స్వదేశీయంగా తోడ్పాటు దక్కకపోవడం వంటి అస్థిరత వాతావరణం లోను బెంచ్ మార్క్ సుచీలు వరుసగా మూడో వారంలో కూడా ఒక మాదిరి లాభాలు గడిచాయి. సెన్సెక్స్ 319.87 పాయింట్లు లేదా 0.52% పెరిగి 61,00.257 వద్ద ముగిసింది అలాగే నిఫ్టీ 87.7. లేదా 0.49 శాతం పెరిగి 1,794.2 వద్ద ముగిసింది. అయితే విస్తృత పరిధి గల మార్కెట్ల పరిస్థితి అంతంత మాత్రమే గానే ఉంది. బిఎస్ఈ స్మాల్, మిడ్ క్యాప్ సూచీలు 0.5 పాయింట్లు తగ్గాయి. ముగిసిన వారంలో విదేశీ మధుపరులు 4,05.80 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేయడం గత పది వారాలలో పోల్చుకుంటే శుభపరిణామంగా చెప్పుకోవాలి. స్వదేశీ మదుపరులు 2,735.1 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొనుగోలు చేసి తమ జోరును కొనసాగించారు. ఫిబ్రవరి నెలలో ఇంతవరకు విదేశీ మదుపరులు రూ.1,48.36 కోట్ల రూపాయల విలువైన షేర్లు అమ్మేసుకుంటే 988.15 కోట్లు విలువైన షేర్లు స్వదేశీ మదుపరులు కొనుగోలు చేయడం విశేషంగా చెప్పుకోవాలి. హిండన్ బర్గ్ నివేదిక ఫలితంగా కోలుకోలేని దెబ్బతిన్న ఆదాని గ్రూపులోని 10 కంపెనీలను నష్టాలు 130 బిలియన్ల అమెరికన్ డాలర్లుగా ఆర్థికనిపుణులు అంచనా వేస్తున్నారు ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థలో కూడా ఒక చిన్న కుదుపులాగా భావించాలి. ఆ విషయం పక్కన పెడితే విదేశీ పెట్టుబడి దారులు సాంకేతిక, సదుపాయాల కల్పన, ఆరోగ్య రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. అయితే అందరూ ఆశావహ దృక్పథంలోనే ఉన్నారని చెప్పడానికి లేదు. అలానే అదానీ గ్రూపుల వ్యవహారం భారత్ కార్పొరేట్ రంగంలోని లొసుగులను బహిర్గతం చేస్తున్న నేపథ్యంలో కొంతమంది విదేశీ మదుపరులలో భయాందోళన నెలకొని ఉన్న మాట మాత్రం వాస్తవమని చెప్పాలి. ఈ భయాల కారణంగా పేరు పొందిన కొన్ని పెట్టుబడిదారీ సంస్థలు చైనా మార్కెట్ల వైపు పయనిస్తున్నాయి. అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు, రూపాయి, డాలర్ మారక విలువలు, ప్రపంచ వ్యాప్తంగా నెలకొని ఉండే సెంటిమెంట్లు ప్రభావం ఉండే స్వదేశీ మదుపరుల నుంచి సరైన మద్దతు మార్కెట్‌కు లభించకపోవడం గమనించదగ్గ విషయం. స్టాక్ మార్కెట్లో గత రెండేళ్ల పరిస్థితి మనం గమనిస్తే మితిమీరిన లాభాపేక్ష లేకపోవడం. షేర్లు కొనుగోలులో ఆచితూచి వ్యవహరించడం మనకు స్పష్టంగా కనిపిస్తోంది. స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టాలని నిర్ణయం తీసుకునే ముందు తమ పెట్టుబడులకు ఢోకా లేకుండా, భారీగా నష్టపోకుండా జాగ్రత్త పడవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో గతంలో చేసిన తప్పులను మననం చేసుకొని సరిదిద్దుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది మనం ఎలా పెట్టుబడులు పెడుతున్నామన్నది ముఖ్యం కాదు. మన స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టేటప్పుడు ఆ కంపెనీ పనితీరును నిశితంగా పరిశీలించాలి. ఆ కంపెనీకి ఎన్ని అప్పులు ఉన్నాయి, కంపెనీ కస్టమర్లు ఎవరు, పోటీదారులు ఎవరన్నా తదితర విషయాలను క్షుణ్ణంగా తెలుసుకున్న తర్వాతే ఏదైనా కంపెనీలో పెట్టుబడి పెట్టాలి. ఇన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే స్టార్ మార్కెట్లో నెగ్గుకు రావడం కష్టమన్న సంగతి తెలుసుకోవాలి.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

తారకరత్న మృతి కారణంగా ఈ నెల 21.22 తేదీల్లో విశాఖపట్నం, ఏలూరులో జరగాల్సిన టిడిపి జోనల్ సమావేశాలు వాయిదా వేసాం. కొత్త షెడ్యూలు త్వరలో ప్రకటిస్తాం.

- అచ్చెన్నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు





తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారకరత్న గారి మృతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, టీడీపీ నాయకులు బొద్దులూరి వెంకటేశ్వరరావు, చప్పిడి రాజశేఖర్, ఓటర్ రామకృష్ణ, దేవినేని శంకర్ నాయుడు, మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు



కనిగిరి మండలం చిన్నర్లపాడు గ్రామ పంచాయతీ నందు ఇదేం కర్మ మన రాష్ట్రాన్ని కార్యక్రమం జరిగింది. టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం అధికారంలోకి రావడం ఖాయమని అప్పుడు ప్రజా సమస్యలన్ని పరిష్కారమవుతాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, బేరి పుల్లారెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి , పిచాలా శ్రీనివాస్ రెడ్డి, సైకం మాలకొండారెడ్డి, నాగిరెడ్డి ఓబుల్ రెడ్డి, పూజల శ్రీను, పూజల , తమ్మినేని వెంకటరెడ్డి, గుదే రమణయ్య కొండయ్య ఇర్ల కిషోర్ బాబు గోపి నర్సింహా రావు గ్రామం పార్టీ అధ్యక్షులు పులి మాలకొండరాయుడు పూజల రమణయ్య ముప్పురి రమణయ్య బాబు పులి రమణయ్య చిన్న కొండయ్య రత్తయ్య డికాల పెద్దన్న కత్తి దానియేలు సిద్ధాటపు వెంకటరెడ్డి సంధి రెడ్డి గోపి గురవారెడ్డి ముద్దు చిన్న వెంకటయ్య ముద్దా ప్రసాదు లోకేష్ అబ్రం ముద్దా యేసుబు ప్రసాదు కంచెర్ల వెంకటేశ్వర్లు వడ్డంపూడి శ్రీనివాసరెడ్డి ప్రసాదు రెడ్డి సంధి రెడ్డి బుచ్చిరెడ్డిముద్ద ప్రభాకరు ముద్ద భాస్కర సిద్ధార్థ శీను ముద్దా వెంకటయ్య వడ్డే మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు 'రీఓరియంటేషన్' క్లాసులు పెట్టాల్సిన సమయం వచ్చింది : వర్ల రామయ్య



ఏపీ పోలీస్ మాన్యువల్, సీ.ఆర్.పీ. సీ, ఇండియన్ పీనల్ కోడ్ వంటి వాటి గురించి మరలా రీ 'ఓరియంటేషన్' క్లాసులు పెట్టాలన్న అభిప్రాయం ప్రజల్లోకూడా బలంగాఉందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారుఁ రీ ఓరియంటేషన్ పెట్టకపోతే భవిష్యత్‌లో ఇప్పటి పోలీస్ అధికారుల తీరు నిజమేనని అనుకునే ప్రమాదం ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థ రెండుగా చీలిపోయిందని, ఒక వ్యవస్థ అధికారపార్టీకి తొత్తుగా వ్యవహరిస్తుంటే, మరోటి చట్టవిరుద్ధంగా పనిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిత్వంలో కొందరు పోలీస్ అధికారుల వ్యవహారశైలి అభ్యంతరకరంగా, చట్టానికి వ్యతిరేకంగా ఉందని, నాలుగేళ్ల జగన్ పాలనని బేరీజువేస్తే, పోలీస్ వ్యవస్థలో 50శాతంపైగా అధికారులకు 'రీఓరియంటేషన్' క్లాసులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. చంద్రబాబుని అడుగడుగునా అడ్డుకోమని, వైసీపీవారిని యథేచ్ఛగా వదిలేయమని పోలీసులకు ఏ చట్టంచెప్పింది? అని ప్రశ్నించారు. పోలీసులకు వారి విధులు, బాధ్యతలు, చట్టాలఅమలు, ఏపీ పోలీస్ మాన్యువల్, సీ.ఆర్.పీ. సీ, ఇండియన్ పీనల్ కోడ్ వంటి వాటిగురించి మరలా రీ 'ఓరియంటేషన్' క్లాసులు పెట్టాల న్న అభిప్రాయం ప్రజల్లోకూడా బలంగాఉందన్నారు. కొందరు పోలీస్ అధికారుల తీరుచూసి, తోటిసహచరులు కూడా వారి ఓవరాక్షన్ చూసి బాధపడుతూ, విస్తు పోతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన కొత్తలో, చంద్రబాబు ప్రతిపక్షనేత హోదాలో, పల్నాడులో అధికారపార్టీ ఆగడాలకు బలైన దళితులకు ధైర్యం చెప్పడానికి ఆత్మకూరుకు బయలుదేరితే, ఆయన్ని ఇంటినుంచి బయటకు రాకుండా, పోలీసులే ఇంటిగేట్లకు తాళ్లు కట్టారన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకతవకలపై టిడిపి నేతల ఫిర్యాదు



ఏపీలో జరగనున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల అవకతవకలపై టిడిపి నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు. సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని టిడిపి బృందం కలిసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్-సీఈవో) ముకేష్ కుమార్ మీనాని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు,ఎమ్మెల్సీ అశోక్ బాబు, బుచ్చి రామ్ ప్రసాద్ తదితరులు కలిసారు. అధికార పార్టీ ఓటర్లను ప్రలోభ పెట్టడంతో పాటు ఓట్లనే తారుమారు చేస్తుందని ఫిర్యాదు చేశారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ఉపాధ్యాయ మరియు పట్టబద్రుల ఎన్నికలలో అవకతవకల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రసాద్ రెడ్డి, అతనిని విసి అని అనేకంటే విజయసాయిరెడ్డి చెంచా అనటం బాగుంటుంది. మహామహులు చదివిన యూనివర్సిటీ సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి వారు వైస్ ఛాన్సర్ గా పని చేసిన యూనివర్సిటీని ఇప్పుడు ఈ ప్రసాద్ రెడ్డి వైసీపీ కార్యాలయంగా మార్చివేశాడు. నిన్న వైజాగ్ లో ఒక ప్రైవేట్ హోటల్లో ప్రైవేట్ కాలేజీల యజమాన్యాలతో మీటింగ్ ఏర్పాటు చేసి వైసీపీకి ఓటు వేయాలి లేకపోతే మీకు ఇబ్బందులు తప్పవు అని చెప్పేసి విసి మాట్లాడటం. వామపక్ష ప్రజా సంఘాలు ఆ హోటల్లోకి వెళ్లి వీడియో తీస్తుంటే వంట గదిలో నుంచి విసి పారిపోయాడు. ఇదే విషయం మీనా గారికి కంప్లైంట్ చేయడం జరిగింది ఆయన సనుకులంగా స్పందించారు నాకు కూడా తెలిసింది విషయం దగ్గర నుంచి రిపోర్ట్ తెప్పించుకొని తప్పకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## మేడిపండు చందంలా సామాజిక న్యాయం : రామాంజనేయులు



జగన్ జమానాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం మేడిపండు చందమైందని, నవరత్నాలపేరుతో ఆయావర్గాల్ని దారుణంగా వంచిస్తున్న ముఖ్యమంత్రి, మూడేళ్ల10 నెలల్లో కేవలం ఆయావర్గాలకు లక్షా80 వేలకోట్లు మాత్రమే ఖర్చు చేశాడని టీడీపీ హెచ్.ఆర్.డీ ఛైర్మన్ బీ.రామాంజనేయులు అన్నారు. రాష్ట్రజనాభాలో 75శాతంపైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమాన్ని జగన్ ఊకదంపుడు ఉపన్యాసాలకే పరిమితం చేశారన్నారు. వైసీపీప్రభుత్వం నాలుగేళ్లలో రూ.7లక్షల 80వేల కోట్ల బడ్జెట్ ఖర్చు చేసిందన్నారు. అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమానికి చేసిన ఖర్చు కేవలం లక్షా 80వేల కోట్లుమాత్రమే. కానీ టీడీపీ ప్రభుత్వం ఆయావర్గాలకు మొదటి మూడుసంవత్సరాల్లోనే రూ.2 లక్షలకోట్లు ఖర్చుచేసింది. జగన్ ప్రభుత్వ బడ్జెట్ తోపోలిస్తే, టీడీపీ వార్షికబడ్జెట్ సరాసరి రూ.1.40 లక్షలకోట్లు మాత్రమే. వైసీపీ సరాసరి వార్షిక బడ్జెట్ రూ.2.29 లక్షల కోట్లు. ఈ లెక్కన వైసీపీ ప్రభుత్వం బడ్జెట్లో ఆయా వర్గాలకు ఖర్చు చేసింది చాలా చాలా తక్కువే. జగన్ రెడ్డి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల సంక్షేమాన్ని ఊకదంపుడు ఉపన్యాసాలకే పరిమితం చేస్తు న్నాడు అనడంలో ఎలాంటి సందేహంలేదన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించడం, చంద్రబాబు వారికోసం ప్రత్యేకంగా అమలుచేసిన పథకాల్ని రద్దుచేయడం ఎలాంటి సామాజికన్యాయమో జగన్ సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు ఎస్సీలకు ప్రత్యేకంగా అమలుచేసిన 27పథకాల్ని, బీసీలకు అమలుచేసిన 28 పథకాల్ని, మైనారిటీలకోసం ప్రవేశపెట్టిన10పథకాల్ని జగన్ నిష్కారణంగా రద్దు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీఎస్టీల అభ్యున్నతికి అతిప్రధానమైన సబ్ ప్లాన్ చట్టాన్ని తుంగలో తొక్కిందన్నారు. 10వేలకోట్ల రూపాయల ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్ని దారిమళ్లించిందన్నారు. బీసీల సంక్షేమం కోసం వెచ్చించాల్సిన రూ.34వేలకోట్ల సబ్ ప్లాన్ నిధుల్నికూడా దారిమళ్లించారన్నారు. ఆదాయం పెరిగినా, లక్షలకోట్లు అప్పులుతెచ్చినా కూడా జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి సాలీనా నిధులు ఖర్చుచేయలేకపోయారన్నారు.

## ఏయూ వీసీపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం: పళ్లా శ్రీనివాసరావు



ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ తన బాధ్యతలు మర్చిపోయి వైసీపీ నేతగా వ్యవహరించడం సరికాదని టీడీపీ నేతలు పేర్కొన్నారు. విశాఖలోని టీడీపీ కార్యా లయంలో మాజీ ఎమ్మెల్యే సీనియర్ నేత పల్లా శ్రీనివాసరావు సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివారం ఓ హోటల్‌లో వివిధ కళాశాలల ప్రతినిధులతో ఏయూ వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ కృష్ణమోహన్, వైసీపీ కీలక నేతలతో సమావేశం కావడంపై టీడీపీ నేతలు ఖండించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రసాదరెడ్డి ఏయూ వీసీ హోదాలో ఉన్నారని, ఎమ్మెల్సీ ఎన్నికలతో ఆయనకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఆయన రాజకీయాల్లోకి వస్తే స్వాగతిస్తామని, ఏదైనా నియోజకవర్గాన్ని ఎంచుకుని తనకు ఇష్టమైన పార్టీనుంచి పోటీ చేయాలని సూచించారు. అంతేకానీ ఎంతో పవిత్రమైన ఏయూ వైస్ చాన్సలర్ హోదాలో ఉండి ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు.



https://www.telugudesam.org/

ప్రజా సమస్యలను మానవత్వంతో పరిష్కరించాలి. కలిసి పనిచేసే తత్వం పెంచుకోండి. కట్టుబాట్లు ఛేదించండి. అధికార క్రమాన్ని మించి ఆలోచించండి. ఫిర్యాదుల పరిష్కారానికి అదే నిజమైన బలం.

- నరేంద్రమోదీ, ప్రధానమంత్రి

# తుప్పు పట్టిన వైర్లు, వెల్డెడ్ సస్పెండర్లు.. మోర్బీ వంతెన విషాదంపై సిట్ నివేదిక



మోర్బీ వంతెన కూలిన ఘటనలో గుజరాత్ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తన ప్రాథమిక విచారణ నివేదికను డిసెంబర్‌లోనే సమర్పించగా అందులోని వివరాలు ఇప్పుడు బహిర్గతమయ్యాయి. కేబుల్‌పై దాదాపు సగం వైర్లకు తుప్పు పట్టడం, పాత సస్పెండర్లను కొత్త వాటితో వెల్డింగ్ చేయడం వంటివి వంతెన కుప్పకూలడానికి దారితీసిన ఘటనలో ప్రధాన తప్పిదాలుగా గుర్తించింది. గతేడాది మోర్బీలో బ్రిడ్జి కూలి 135 మంది మృతిచెందారు. బ్రిటీష్ కాలం నాటి పాలకులు 1887లో మచ్చు నదిపై నిర్మించిన రెండు ప్రధాన కేబుల్స్‌లో ఒక కేబుల్ తుప్పు పట్టడంతోపాటు దాదాపు సగం వైర్లు తెగిపోయాయని తేలింది. సిట్ నివేదక ప్రకారం నదికి ఎగువన ఉన్న ప్రధాన కేబుల్ తెగిపోవడంతో విషాదం చోటుచేసుకుంది. 2022 డిసెంబర్‌లోనే ఐదుగురు సభ్యుల సిట్ బృందం ఈ ప్రాథమిక నివేదకను సమర్పించగా రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ఇటీవల మోర్బీ మున్సిపాలిటీతో దీన్ని పంచుకుంది. అజంతా మాన్యుఫ్యాక్చరింగ్ లిమిటెడ్ (ఒరేవా గ్రూప్) 2922 అక్టోబర్ 30న కుప్పకూలిన మచ్చు నదిపై బ్రిటీష్ కాలం నాటి సస్పెన్షన్ బ్రిడ్జి నిర్వహణకు బాధ్యత వహిస్తుంది. వంతెన మరమ్మతులు, నిర్వహణ మరియు నిర్వహణలో అనేక లోపాలను సిట్ గుర్తించింది.

ప్రతి కేబుల్ ఏడు తంతువులతో రూపొందించి ఉంది. ప్రతి ఒక్కటి ఏడు ఉక్కు వైర్లను కలిగి ఉంది. ఈ కేబుల్‌ను రూపొందించడానికి మొత్తం 49 వైర్లను ఏడు తంతువులుగా కలపడం జరిగిందని సిట్ నివేదిక పేర్కొంది. ఈ 49 వైర్లలో (ఆ కేబుల్) 22 తుప్పు పట్టినట్లు గమనించింది. ఇది ఘటనకు ముందే ఆ వైర్లు ఇప్పటికే విరిగిపోయి ఉండవచ్చని సూచిస్తోంది. మిగిలిన 27 వైర్లు ఇటీవల విరిగిపోయాయని సిట్ పేర్కొంది. పునరుద్ధరణ పనిలో పాత సస్పెండర్లు (ప్లాట్‌ఫారమ్ డెక్‌తో కేబుల్‌ను కనెక్ట్ చేసే స్టీల్ రాడ్‌లు) కొత్త సస్పెండర్లతో వెల్డింగ్ చేశారు. అందువల్ల సస్పెండర్ల ప్రవర్తన మార్చబడింది. ఈ రకమైన వంతెనల్లో సింగిల్ రాడ్ సస్పెండర్లుండాలి. అప్పుడే వంతెన భారాన్ని భరించగలిగే స్థితిలో ఉంటుందని సిట్ నివేదిక పేర్కొంది.

# గోద్రా రైలు దగ్ధం కేసులో మరణ శిక్షే సరైనది

2002 గోద్రా రైలు దహనం కేసులో 11 మంది దోషులకు మరణశిక్ష విధించేలా ఒత్తిడి తెస్తామని గుజరాత్ ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పార్దివాలాతో కూడిన ధర్మాసనం ఈ కేసులో పలువురు నిందితుల బెయిల్ పిటీషన్లను మూడు వారాల తర్వాత విచారణకు ఫిక్స్ చేసింది. వారికి విధించిన అసలు శిక్షలు, ఇప్పటివరకు జైలులో గడిపిన కాలం వంటి వివరాలతో కూడిన కన్సాలిడేటెడ్ చార్ట్‌ను దాఖలు చేయాలని ఇరుపక్షాల న్యాయవాదులను కోరింది. 'ఉరిశిక్షలను జీవిత ఖైదుగా మార్చిన దోషులకు మరణశిక్ష విధించాలని తీవ్రంగా ఒత్తిడి చేస్తాము. మహిళలు, పిల్లలు సహా 59 మందిని సజీవ దహనం చేసిన అరుదైన కేసుల్లో ఇది అత్యంత అరుదైన'దని గుజరాత్ ప్రభుత్వం తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనానికి తెలిపారు. వివరాలు తెలియజేస్తూ, ఈ కేసులో 11 మంది దోషులకు ట్రయల్ కోర్టు మరణశిక్ష విధించిందని, మరో 20 మందికి జీవిత ఖైదు విధించిందని న్యాయ అధికారి తెలిపారు. ఈ కేసులో మొత్తం 31 మంది దోషులను హైకోర్టు సమర్థించింది. 11 మంది దోషుల మరణశిక్షలను జీవిత ఖైదుగా మార్చిందని మెహతా చెప్పారు. 2002 ఫిబ్రవరి 27న గుజరాత్‌లోని గోద్రా వద్ద రైలులోని ఎస్-6 కోచ్‌ని తగులబెట్టి రాష్ట్రంలో అల్లర్లను సృష్టించడంతో 59 మంది చనిపోయారు. 11 మంది దోషులకు మరణశిక్షను జీవిత ఖైదుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అప్పీలు చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఇద్దరు దోషులకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. మరో ఏడు బెయిల్ పిటీషన్లు తీర్పు పెండింగ్‌లో ఉన్నాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ నేతల ఇళ్లపై ఈడీ దాడులు

కోల్ లెవీ మనీ లాండరింగ్ కేసులో కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిందని, కాంగ్రెస్ పార్టీ నేతలకు సంబంధించిన ప్రాంగణాల్లో కూడా సోదాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్‌లో ఫిబ్రవరి 24 నుంచి మూడురోజుల పాటు కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశం జరగనున్న నేపథ్యంలో ఈ దాడులు జరిగాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, భిలాయ్ (దుర్గ్ జిల్లా)లోని ఎమ్మెల్యే దేవేంద్ర యాదవ్, ఛత్తీస్‌గఢ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కోశాధికారి రాంగోపాల్ అగర్వాల్, ఛత్తీస్‌గఢ్ స్టేట్ బిల్డింగ్ అండ్ ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ సహా డజనుకు పైగా స్థానాల్లో సోమవారం ఉదయం నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. రాయ్‌పూర్‌లో సుశీల్ సన్నీ అగర్వాల్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్పీ సింగ్, మరికొందరు అధికార పార్టీ నేతలపై కూడా దాడులు జరిగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగిన బొగ్గు లెవీ కుంభకోణంలో నేరాల ద్వారా వసూళ్లు పొందిన వారిపై ఈడీ విచారణ జరుపుతోందని వారు తెలిపారు.




## జమ్మూ-కశ్మీర్‌లో హిమపాతం ధ్వంసమైన ఇళ్లు

జమ్మూ కశ్మీర్‌లోని సోనామార్గ్ ప్రాంతంలో హిమపాతం కారణంగా తొమ్మిది ఇళ్లు ధ్వంసమైన తర్వాత సహాయ కార్యకలాపాలను నిర్వహించడంలో సైన్యాన్ని సోమవారం దింపారు. వారు పౌర పరిపాలనకు సహాయం చేసినట్లు అధికారులు తెలిపారు. ఆదివారం రాత్రి గండేర్‌బల్ జిల్లాలోని సోనామార్గ్ ప్రాంతంలోని రెజాన్ గ్రామంలో హిమపాతం సంభవించింది. ఇళ్లు దెబ్బతినడమే కాకుండా 14 పెంపుడు జంతువులు హిమపాతంలో మృతి చెందినట్లు వారు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి మానవ ప్రాణనష్టం జరగలేదు. ఈ ఉదయం ప్రారంభించిన రెస్క్యూ ఆపరేషన్‌లో 34 అస్సాం రైఫిల్స్‌కు చెందిన దళాలు జిల్లా యంత్రాంగానికి సహకరించాయి.

## ఆజంఖాన్ ఆట ముగిసింది : జయప్రద

సమాజ్‌వాదీ పార్టీ నేత ఆజంఖాన్ ఆట ముగిసిందని ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ జయప్రద వ్యాఖ్యానించారు. ఆయన చేసిన తప్పునకు శిక్ష పొందారని, ఇక చేసిన పాపాలకు మూల్యం చెల్లించాల్సి ఉందని ఆమె అన్నారు. ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు మీరట్‌కు వచ్చిన రాంపూర్ మాజీ ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాల్లో వివిధ పార్టీల మధ్య విభేధాలు ఉంటాయని, కానీ మహిళలను గౌరవించడం మరిచి అన్యాయం చేసేంత అధికార అహంకారం ఉండకూడదని ఆమె చెప్పారు. "ఆజంఖాన్, ఆయన కుమారుడు అబ్దుల్లా ఆజంలకు మహిళలను ఎలా గౌరవించాలో తెలియదని, ఆజంఖాన్ చేసిన పనికి శిక్ష అనుభవించారని ఆమె పేర్కొన్నారు.

## భర్త, అత్తను చంపి కనుమలో పడేసి..!

భర్తను, అతని తల్లిని హత్య చేసి మేఘాలయలోని ఒక కనుమలో పడేసింది ఒక భార్య, ప్రియుడు, ఆమె స్నేహితురాలితో కలిసి వారిద్దరినీ హత్యచేసి ముక్కలుగా నరికి, పాలిథిన్ సంచుల్లో ప్యాక్ చేశారు. తరువాత మేఘాలయకు తరలించి కనుమల్లో పడవేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. గత ఏడాది ఆగస్టు-సెప్టెంబర్‌లో ఈ హత్యలు జరిగాయని, మేఘాలయ నుంచి ఆదివారం తల్లి మృతదేహంలోని కొన్ని భాగాలు స్వాధీనం చేసుకోవచ్చని వారు తెలిపారు. "ఈ హత్య సుమారు ఏడు నెలల క్రితం జరిగింది. మేము ముగ్గురు నిందితులను అరెస్టు చేసి విచారిస్తున్నా"ని గౌహతి పోలీస్ కమిషనర్ దిగంత బరాహ్ చెప్పారు. మరిన్ని వివరాలు అందించేందుకు నిరాకరించారు. హత్య తరువాత తన భర్త, అత్త తప్పిపోయారని భార్య ఫిర్యాదుచేసింది. భర్త, అత్తను అమరేంద్ర దే, శంకరి దేగా గుర్తించారు.

# ప్రపంచం

చైతన్యరథం
https://www.telugudesam.org/



మా ప్రాదేశిక గగనతలంలో చైనా నిఘా బెలూన్ సంచారం సహించరానిది. దేశ సార్వభౌమత్వానికి విఘాతం కలిగించే ఈ తరహా చర్యలను ఉపేక్షించబోం.
- అంటోని బ్లింకెన్, అమెరికా విదేశాంగ మంత్రి



నందమూరి తారకరత్న అశ్రునివాళులు అర్పిస్తున్న ఎన్ఆర్ఐటిడిపి కువైట్ విభాగ సభ్యులు

## టెక్సాస్‌లో కాల్పులు: ముగ్గురు మృతి




అమెరికాలో ఆగని గన్ సంస్కృతి

గలెనా పార్క్ (టెక్సాస్): అమెరికాలో గన్ సంస్కృతికి అడ్డంకి లేకుండా పోతోంది. మొన్నటికి మొన్న కాలిఫోర్నియాలో కాల్పులు కలకలం రేపగా ఇప్పుడు టెక్సాస్‌ను వణికించింది. వారంలో ఎక్కడో ఒకచోట కాల్పుల ఉదంతాలు కొనసాగుతూనే ఉన్నాయి. టెక్సాస్‌లో శనివారం రాత్రి 12 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడి ఆ తరువాత తప్పించుకుపోతూ ముగ్గురు టీనేజ్ బాలికలను, ఒక గర్భిణీని కాల్చి చంపి తనను తాను కాల్చుకు ఆత్మహత్య చేసుకున్నాడో దుండగుడు. శనివారం రాత్రి 10.30 గంటలకు ఈ ఘటనలు జరిగాయని పోలీసులు తెలిపారు. హత్యకు గురైన బాలికలు 19, 14, 13 ఏళ్లుంటాయని హారిస్ కౌంటీ షెరీఫ్ ఎడ్ గొంజాలెజ్ తెలిపారు. 38 ఏళ్ల వ్యక్తి 12 ఏళ్ల బాలికపై దాడి చేసి, ఇంటి నుంచి బయటకు వెళ్లమని చెప్పాడని గొంజాలెజ్ చెప్పారు. ఆమె ఏడాది పసికందును పట్టుకుని పారిపోయింది. ఆమె ఇంటి నుంచి బయటకు వచ్చిన సమయంలో ఒంటిపై దుస్తులు కూడా లేవని, పొరుగువారి ఇంటికి వెళ్లిందని, విషయం తెలుసుకున్న స్థానికులు గలెనా పార్క్ పోలీసులకు ఫిర్యాదుచేశారని అధికారులు తెలిపారు. తాము ఘటనా ప్రాంతానికి చేరుకునేసరికి ఇద్దరు బాలికలు ప్రాణం కోల్పోయి కనిపించారని పోలీసులు చెప్పారు. హతులు 12, 19 ఏళ్లవాళ్లిద్దరూ అక్కాచెల్లెళ్లని, వారి తల్లి దుండగుడి గర్ల్‌ఫ్రెండ్ అని పోలీసులు భావిస్తున్నారు. దుండగుడు కాల్పులు జరిపిన సమయంలో ప్రియురాలు ఇంట్లో లేదని వారు చెప్పారు. ఆ సమయంలో ఇంట్లో మరో గర్భిణి కూడా ఉందని పేర్కొన్నారు. దుండగుడికి మరో ఇద్దరు సహకరించారని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. కాల్పులకు కారణం తెలియరాలేదు. 2023 కొత్త సంవత్సరం వస్తూనే అమెరికాలో పలు ప్రాంతాల్లో విషాద ఘటనలు చోటుచేసుకోవడం పట్ల అసోసియేటెడ్ ప్రెస్ ఆందోళన వ్యక్తంచేసింది. ప్రస్తుతం కూడా నేరస్తుడిది ఆత్మహత్య కాగా, మరో ముగ్గురు హత్యకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. మిస్సిస్సిప్పిలో గత శుక్రవారం జరిగిన సామూహిక కాల్పుల్లో ఆరుగురు చనిపోయారు. మిచిగాన్ స్టేట్ యూనివర్శిటీలో గత సోమవారం జరిగిన కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు మరణించారు. ఐదుగురు గాయపడ్డారు. ఇలా వారానికో ఘటన చోటుచేసుకోవడం పట్ల అటీ కారణాలు వెల్లడికాకపోవడం ప్రజల్లో ఆందోళనకు దారితీస్తోంది.

## ఇక పసిఫిక్ ఫైరింగ్ రేంజ్: కిమ్ జోంగ్ ఉన్ సోదరి



సియోల్: ఉత్తర కొరియా సోమవారం రెండు స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. పసిఫిక్‌ను ఫైరింగ్ రేంజ్‌గా మారుస్తానని కిమ్ జోంగ్ ఉన్ సోదరి హెచ్చరించడంతో 48 గంటల్లో ప్యోంగ్యాంగ్ రెండవ ప్రయోగాన్ని ప్రారంభించినట్లు సియోల్ తెలిపింది. టోక్యో కూడా ప్రయోగాన్ని ధ్రువీకరించింది. అనుమానిత బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిందని, కోస్ట్‌గార్డ్ బహుళ ప్రక్షేపకాలపై హెచ్చరికలు జారీ చేసిందని తెలిపింది. తూర్పు సముద్రంలోకి 600 మి.మీ మల్టిపుల్ రాకెట్ లాంచర్లతో రెండు షాట్లను కాల్చిందని ఒక ప్రకటన విడుదల చేసింది. శనివారం ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి కాల్చి దాన్ని డ్రిల్‌గా పేర్కొంది. ఆ తరువాత 48 గంటల అనంతరం ప్యోంగ్యాంగ్ క్షిపణి ప్రయోగించిందని జపాన్ తెలిపింది.

## రెండు నగరాల్లో కుటుంబ నియంత్రణపై నిషేధం:తాలిబన్



ఆఫ్ఘనిస్థాన్‌లో మహిళలకు మరో ఎదురుదెబ్బ. గర్భనిరోధక సాధనాల అమ్మకాలను తాలిబన్లు నిషేధించారు. జనాభా నియంత్రణ అంటే ముస్లిం జనాభాను నియంత్రించే కుట్రగా తాలిబన్లు ఆరోపించారు. దేశంలోని రెండు ప్రధాన నగరాలు- రాజధాని కాబూల్, మజార్-ఇ-షరీఫ్‌ల్లో జనన నియంత్రణ సంబంధిత వస్తువుల అమ్మకాలను తాలిబన్ నిలిపివేసింది. దీని కోసం, అన్ని గర్భనిరోధక మందులు, పరికరాలను పారవేయాలని ఫార్మసీలకు గ్యాగ్ ఆర్డర్ జారీ చేశారని గార్డియన్ తెలిపింది. వాస్తవానికి తాలిబాన్ సభ్యులు ఈ అంశంలో ఇంటింటికీ తిరుగుతూ మంత్రసానులను, ఫార్మసీలను బెదిరిస్తున్నారు. రెండు నగరాల్లోని ఇతర ఫార్మసీ యజమానులు ఎటువంటి గర్భనిరోధక వస్తువులను రీస్టాక్ చేయవద్దని తమకు చెప్పారని, ఇప్పటికే ఉన్న స్టాక్‌ను విక్రయించడానికి వారు చాలా భయపడుతున్నారని ధ్రువీకరించారు.



## తుర్కియేలో రెండుగా చీలిన ఓ గ్రామం

ఇస్తాంబుల్: మొదటి సారి 7.8, 7.5 తీవ్రతతో భారీ భూకంపాలు వచ్చిన తర్వాత ఇప్పటి వరకు సుమారు 6,040 సార్లు భూమి కంపించిందని తుర్కియే ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో 40 కంపనలు 5.0 నుంచి 6.0 తీవ్రతతో రాగా, ఒకటి మాత్రం 6.6 తీవ్రతతో వచ్చిందని తెలిపింది. ఈ ప్రకంపనల తీవ్రతకు కకావికలమైన తుర్కియే దుస్థితికి అన్‌టాకియా నగరం సమీపంలో ఉన్న దెమిర్‌కొప్రు అనే గ్రామం సజీవసాక్ష్యంగా నిలుస్తోంది. వరసగా వచ్చిన ప్రకంపనలు ఈ గ్రామాన్ని రెండుగా చీల్చేశాయి. కొన్ని ఇళ్లు క్రమంగా కూరుకుపోతూ 13 అడుగుల లోతుకు వెళ్లిపోయాయి. భూమి రెండుగా చీలిన తర్వాత ఆ మధ్యలో ఇరుక్కుపోయి చనిపోయిన ఆవుకు చెందిన కళేబరం ఇక్కడి దైన్యాన్ని కళ్లకు కడుతోంది. కొన్ని చోట్ల వీధి రోడ్లు, చెట్లు పైకి లేచిపోయి ఇళ్లు దిగువకు వెళ్లిపోయాయి.

## రష్యాకు చైనా ఆయుధాలు, సైన్యం: అమెరికా



వాషింగ్టన్: ఉక్రెయిన్‌తో వివాదంలో రష్యాకు ఆయుధాలు కల్పించాలని చైనా పరిశీలిస్తోందని అమెరికా ఆదివారం ఆరోపించింది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి ఈ వారంతో ఏడాది పూర్తికావస్తోంది. అమెరికా గగనతలంపై ఎగురుతున్న చైనా నిఘా బెలూన్‌ను అమెరికా కూల్చిన నేపథ్యంఓ చైనా కదలికలపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అనుమానాలు వ్యక్తంచేశారు. యురోపియన్ యూనియన్ కూడా ఉక్రెయిన్‌లో జరిగిన సంఘర్షణలో ఆయుధాల వినియోగంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఉక్రెయిన్ దళాలు ఎదుర్కొంటున్న తీవ్రమైన మందుగుండు సామాగ్రి కొరతను వారాల్లోగా పరిష్కరించాలని పేర్కొంది. చైనా ఇప్పుడు మాస్కోకు మందుగుండు సామగ్రి నుంచి ఆయుధాల వరకు ప్రాణాంతక మద్దతు అందించడాన్ని పరిశీలిస్తోందని బ్లింకెన్ చెప్పారు. ఇదే విషయంపై మ్యూనిచ్‌లో కలిసినప్పుడు రష్యా విదేశాంగమంత్రికి ఆందోళన తెలియజేశానని ఆయన అన్నారు. వివాదం ఉన్నప్పటికీ చైనా రష్యాతో సంబంధాలను మరింతగా పెంచుకుంటోందని పశ్చిమ దేశాలు ఆందోళనలో ఉన్నాయి.

## బ్రెజిల్‌లో వర్ష బీభత్సం: 36 మంది జలసమాధి



సావో పాలో (బ్రెజిల్): భారీ వర్షాల కారణంగా బ్రెజిల్‌లోని ఉత్తర సావో పాలో రాష్ట్రంలో వరదలు, కొండచరియలు విరిగిపడి 36 మంది మరణించారని అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. సావో సెబాస్టియావో నగరంలో 35 మంది మరణించారని, పొరుగున ఉన్న ఉబాతుబాలో ఏడేళ్ల బాలిక చనిపోయిందని సావో పాలో రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. కొండచరియలు విరిగిపడటంతో డజన్ల కొద్దీ తప్పిపోయారని, 50 ఇళ్ళు కూలిపోయాయని బ్రెజిల్ అధికారులు చెప్పారు. ఆ ప్రాంతంలోని నగరాల్లో కార్నివాల్స్‌ను రద్దుచేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వేసవి వేడి నుంచి ఉపశమనం పొందడం కోసం ఉసిరి రసం తాగడం మంచిది. ఉసిరి రసం కేవలం దాహాన్ని తీర్చడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని చెబుతున్నారు వైద్యులు.



# రక్తహీనతకు ఎండు ద్రాక్ష

రక్తహీనత సర్వ సాధారణ సమస్య. పిల్లల్లో, మహిళల్లో మరింత ఎక్కువ. మనదేశంలో 6 నెలల నుంచి ఆరేళ్ల వయసు పిల్లల్లో 67% మంది, మహిళల్లో 57% మంది దీంతో బాధపడుతున్నారని అంచనా. దీనికి ప్రధాన కారణం ఎర్ర రక్తకణాలు తగినంతగా ఉత్పత్తి కాకపోవటం. ఉత్పత్తి అయినా కొందరిలో త్వరగా క్షీణిస్తుంటాయి. రక్తం కోల్పోవటమూ దీనికి కారణమవుతుంది. చాలామందిలో ఐరన్ లోపంతోనే రక్తహీనత తలెత్తుతుంటుంది. ఇది లోపిస్తే ఎర్ర రక్తకణాలు తగినంత ఉత్పత్తి కావు. దీంతో అలసట, ఆయాసం వంటి లక్షణాలు వేధిస్తాయి.



ఐరన్ లోపం తగ్గటానికి ఎండు ద్రాక్ష బాగా పనిచేస్తుంది. ఇందులో ఐరన్‌తో పాటు యాంటీఆక్సిడెంట్లూ ఉంటాయి. రాత్రిపూట 10-15 ఎండు ద్రాక్షలను నీటిలో నానబెట్టి, ఉదయాన్నే పరగడుపున వీటిని తిని నీళ్లు తాగటం మంచిది. ఇది ఐరన్ లోపాన్ని తగ్గిస్తుంది. ఫలితంగా రక్తహీనతా తగ్గుతుంది. నల్ల ఎండుద్రాక్షలో పొటాషియం దండిగా ఉంటుంది. అలాగే క్యాల్షియం కూడా బాగానే ఉంటుంది. ఇవి ఎముక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. పెళుసు బారకుండా కాపాడతాయి. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్‌తో పాటు విటమిన్ సి కూడా ఉంటుంది. శరీరం ఖనిజాలను త్వరగా గ్రహించుకోవటానికి విటమిన్ సి తోడ్పడుతుంది. ఫలితంగా వెంట్రుకలూ ఆరోగ్యంగా ఉంటాయి. రోజూ కొన్ని ఎండుద్రాక్ష పళ్లను తినటం గుండె ఆరోగ్యానికీ మేలే. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి మరి. కొలెస్ట్రాల్ తగ్గితే రక్తనాళాల్లో పూడికలు ఏర్పడటమూ తగ్గుతుంది. దీంతో గుండెకు రక్త ప్రసరణ సాఫీగా సాగుతుంది. నల్ల ఎండుద్రాక్షలో ఐదు వృక్ష రసాయనాలు.. ఓలియానోలిక్ యాసిడ్ వంటి యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి పళ్లు పుచ్చిపోకుండా కాపాడుతున్నట్టు అమెరికాలో నిర్వహించిన అధ్యయనాలు చెబుతున్నాయి. శక్తిని కూడా పెంపొందిస్తుంది. ఛాతీ మంట, అజీర్ణం తగ్గటానికీ దోహదం చేస్తుంది.

## ఆరోగ్య చిట్కాలు

1 ఎండుద్రాక్షలో పీచూ ఎక్కువగానే ఉంటుంది. మల విసర్జన సాఫీగా అయ్యేలా చేస్తుంది. ఎండుద్రాక్షలోని పొటాషియం రక్తంలో సోడియం మోతాదులు తగ్గటంలో సాయం చేస్తుంది.



2 ఎండుద్రాక్ష తరచూ కాసినిన ఎండుద్రాక్షలను తింటుంటే రక్తపోటు తగ్గుముఖం పడుతుంది. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్‌తో పాటు విటమిన్ సి కూడా ఉంటుంది.



3 ఎండుద్రాక్ష అందం ఇనుమడించటానికీ తోడ్పడుతుంది. దీనిలో ఐరన్‌తో పాటు యాంటీఆక్సిడెంట్లూ ఉంటాయి. ఇవి చర్మం నిగనిగలాడేలా చేస్తాయి. ఎండుద్రాక్ష మహిళల్లో నెలసరి సమయంలో వచ్చే నొప్పి తగ్గటానికీ తోడ్పడుతుంది.

## హెల్ప్ డెస్క్

### ఊపిరితిత్తులలో నీరు ఎందుకు చేరుతాయి?



కొన్ని రకాల ఇన్ ఫెక్షన్లు ఊపిరితిత్తులను దెబ్బతీస్తాయి. దీన్నే పల్మనరీ ఎడెమా అంటారు. ఊపిరితిత్తులలో నీరు చేరినపుడు ఛాతీలో నొప్పి వస్తుంది. నీరు ఎక్కువ పెరిగినపుడు ఆయాసం,దగ్గు కూడా వస్తుంది. జ్వరం రావొచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. కఫంలో రక్తం, గుండె చప్పుడు పెరగడం, శరీరం చల్లగా ఉండటం, శ్వాసతీసుకునేప్పుడు శబ్ధం రావడం, అలసట, ఆందోళన, కాళ్ల వాపులు ఉంటాయి. కొన్ని రకాల ఇన్ ఫెక్షన్లు ఊపిరితిత్తులను దెబ్బతీస్తాయి. ముఖ్యంగా వర్షాకాలం, చలికాలంలో ఊపిరితిత్తులలో నీరు సమస్య చాలా మందిని ఇబ్బందిపెడుతూ ఉంటుంది. దీన్నే పల్మనరీ ఎడెమా అంటారు.

# నులి పురుగులకు కొబ్బరి మందు!



నులి పురుగులు తగ్గటానికి బోలెడన్ని చిట్కాలు ఉన్నప్పటికీ వీటిల్లో అన్నింటికన్నా సమర్థమైంది కొబ్బరి. ఇది అతి ప్రాచీనమైన చికిత్స. అన్నిరకాల నులి పురుగులు తగ్గటానికి తోడ్పడుతుంది. అల్పాహారం తినే సమయంలో ఒక చెంచాడు తాజా కొబ్బరి కోరును తినాలి. మూడు గంటల తర్వాత కొద్దిగా ఆముదం తాగాలి. నులి పురుగులు తొలగిపోయేంతవరకు ఇలాగే చేయాలి. పురాతన కాలం నుంచి వాడుతున్న మరో దినుసు వెల్లుల్లి. తాజా వెల్లుల్లి, వెల్లుల్లి నూనె రెండూ నులి పురుగులు తగ్గటానికి తోడ్పడేవే. అతి పురాతనమైన పద్ధతి షూలో ఒకట్రెండు తాజా వెల్లులి రెబ్బలను పెట్టుకోవటం. నడుస్తున్నప్పుడు ఇవి నలిగిపోయి, నులి పురుగులను చంపే నూనె బయటకు వస్తుంది. ఇది చర్మం ద్వారా రక్తంలోకి చేరుకొని.. అక్కడ్నుంచి పేగుల్లోకి వెళ్తుంది. నులి పురుగులతో బాధపడే పిల్లలకు రోజూ ఒక కప్పు తురిమిన క్యారెట్‌ను ఇచ్చినా మేలే. క్యారెట్ అన్నిరకాల పరాన్నజీవులను అరికడుతుంది. ముఖ్యంగా థ్రెడ్ పురుగుల నిర్మూలనకు బాగా ఉపయోగపడుతుంది. దానిమ్మ చెట్టు కాండం, వేరు బెరడులూ నులి పురుగులు తగ్గటానికి తోడ్పడతాయి. వేరు బెరడు అయితే ఇంకా ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఈ బెరడును నీటిలో మరిగించి కషాయం చేసుకోవాలి. చల్లారిన తర్వాత తాగాలి. పెద్దవాళ్లు 90 మి.లీ. నుంచి 180 మి.లీ. మోతాదులో తీసుకోవచ్చు. గంటకోసారి చొప్పున మూడు సార్లు తాగాలి. చివరి మోతాదు తాగాక విరేచనం వచ్చే మందు వేసుకోవాలి. పిల్లలకైతే ఈ కషాయాన్ని 30-60 మి.లీ. మోతాదులో ఇవ్వచ్చు. బద్ద పురుగులు తగ్గటానికిది బాగా ఉపయోగపడుతుంది.



చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఎన్నికలు ఆదివారం హైదరాబాద్ ఫిలించాంబర్‌లో జరిగాయి. ఉదయం నుంచి ఓటింగ్ ప్రారంభమైంది. ఈ కౌన్సిల్‌లో మొత్తం 1134 మంది సభ్యులున్నారు. ఇందులో 678 ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల్లో దామోదర ప్రసాద్ అధ్యక్షుడిగా గెలుపొందారు.



30

కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఎన్టీఆర్ 30 సినిమా ప్రారంభ కార్యక్రమం నందమూరి తారకరత్న మరణంతో వాయిదా పడ్డది.



## ఖుషి సినిమాపై సమంత క్లారిటీ

సమంత చేతిలో ప్రస్తుతం శాకుంతలం, ఖుషి, సిటడెల్ వెబ్ సిరీస్ ఉన్నాయి. వీటిలో విజయ్ దేవరకొండ హీరోగా శివనిర్వాణ దర్శకత్వంలో చేస్తున్న ఖుషి షూటింగ్ నయా షెడ్యూల్ ఫిబ్రవరిలో షురూ కానుందని, సామ్ కూడా చిత్రీకరణలో పాల్గొనబోతుందని వార్తలు వచ్చాయి. అయితే ఎప్పుడూ డేట్స్ విషయంలో సందిగం నెలకొంటుండటంతో ఖుషి మూవీ షూటింగ్ డైలామాలో పడ్డది. ప్రస్తుతం రాజ్-డీకేతో చేస్తున్న వెబ్‌సిరీస్ సిటడెల్ చిత్రానికి ఎన్ని డేట్స్ కావాలనే విషయంలో సమంతకు క్లారిటీ వచ్చిందట. ఈ నేపథ్యంలో డేట్స్ విషయంలో డైలామాకు చెక్ పడటంతో సమంత మార్చి మొదటి వారం నుంచి అందుబాటులో ఉండనున్నట్లు డైరెక్టర్ శివనిర్వాణకు చెప్పినట్టు టాక్. ఈ ప్రకారం సమంత చెప్పిన సమయానికి సెట్స్‌కు వస్తే ఖుషి సినిమా షూటింగ్ పార్ట్ 20-30 రోజుల్లో పూర్తి కానుందని సమాచారం.



## తారకరత్నకు కన్నీటి వీడ్కోలు: ముగిసిన అంత్యక్రియలు

జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానం వరకు అభిమానుల నీరాజనాల మధ్య సినీ నటుడు తారకరత్న అంతిమయాత్ర కొనసాగింది. అనంతరం మహాప్రస్థానంలో తారకరత్న అంత్యక్రియలు ముగిశాయి. తండ్రి మోహనకృష్ణ చేతుల మీదుగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కుటుంబసభ్యులు, అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఫిలించాంబర్‌లో అభిమానులు, సినీ ప్రముఖులు తారకరత్న పార్థీవదేహానికి నివాళి అర్పించారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానం వరకు అంతిమయాత్ర సాగింది. నందమూరి అభిమానులు అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని తారకరత్నకు తుది వీడ్కోలు పలికారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 3వ టెస్ట్ మ్యాచ్ మార్చి ఒకటో తేదీ నుంచి జరగనుంది.



## అనిల్ కుంబ్లే 21ఏళ్ల రికార్డు బ్రేక్ చేసిన జడ్డూ

ఆస్ట్రేలియాపై రెండో టెస్టులో టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా బౌలింగ్‌లో కెరీర్ బెస్టు గణాంకాలు నమోదు చేసిన విషయం తెలిసిందే. రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లతో ఆసీస్‌ను దెబ్బ కొట్టిన అతను ఈ ఫార్మాట్‌లో రెండోసారి పది వికెట్ల ఫీట్ సాధించాడు. అంతేకాదు ఈ టెస్టులో జడేజా 21 ఏళ్ల రికార్డు బద్ధలు కొట్టాడు. ఒకే ఇన్నింగ్స్‌లో ఐదుగురు బ్యాటర్లను బౌల్డ్ చేసి అతను ఈ రికార్డు సృష్టించాడు. కుంబ్లే తర్వాత ఈ ఫీట్ సాధించిన రెండో స్పిన్నర్‌గా నిలిచాడు.

### నేటి మ్యాచ్‌లు

పాకిస్థాన్ ఉమెన్ x ఇంగ్లాండ్ ఉమెన్
(సా.6.30 నుంచి)

## ఐపీఎల్‌కు ధోనీ గుడ్ బై..?

### మే 14న సీఎస్కే తరపున ఆఖరి మ్యాచ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 16వ సీజన్ షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి మొదలైంది. తమ అభిమాన క్రికెటర్ల బ్యాటింగ్ విన్యాసాలను ఎప్పుడెప్పుడు చూస్తామా అని అంతా ఎదురు చూస్తున్నారు. అయితే.. ఈ సీజన్‌తో భారత జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్‌కు గుడ్ బై చెప్పనున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరకుంటే ధోనీ మే 14న సీఎస్కే తరపున ఆఖరి మ్యాచ్ ఆడేసినట్టే. అవును.. సొంత గ్రౌండ్ చెపాక్ స్టేడియంలో ఈ దిగ్గజ క్రికెటర్ ఆఖరి మ్యాచ్ ఆడనున్నాడు. మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో సీఎస్కే తలపడనుంది. ఈ విషయాన్ని సీఎస్కే అధికారి ఒకరు వెల్లడించాడు. ఇన్‌సైడ్‌స్పోర్ట్‌తో అతను మాట్లాడుతూ.. 'ఇది ధోనీ ఆఖరి ఐపీఎల్. అయితే.. మరో సీజన్ ఆడాలా? వద్దా? అనేది ధోనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఇప్పటివరకైతే అతను రిటైర్ అవుతున్నట్టు మేనేజ్‌మెంట్‌కు చెప్పలేదు. మళ్లీ ఐపీఎల్ చెన్నైకు రావడం అనేది సీఎస్కే అభిమానులకు ప్రత్యేకమైన విషయం. ఒకవేళ ధోనీ ఆఖరి సీజన్ ఆడితే అది చాలా బాధాకరం' అని అతను వెల్లడించాడు.



తెలంగాణ

చైతన్యరథం

# తారకరత్నకు టీటీడీపీ అధ్యక్షుడు కాసాని ఘన నివాళి





శంకర్ పల్లి మండలం మోకిలలో సినీ హీరో, టిడిపి నేత నందమూరి తారకరత్న పార్థివ దేహానికి తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నివాళి అర్పించారు. అనంతరం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ టీడీపీ సమన్వయకర్త కంభంపాటి రాంమోహన్ రావు, పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఇతర పార్టీ నేతలతో కలిసి దివంగత తారకరత్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ తారకరత్నతో తనకున్న పరిచయాన్ని స్మరించుకున్నారు. నందమూరి కుటుంబ వారసుడిగా సినీ రంగ ప్రవేశంతోనే హీరోగా ఒకేరోజు అత్యధిక సినిమా షూటింగ్స్ ప్రారంభించి గిన్నిస్ రికార్డ్స్ సాధించిన ఘనత తారకరత్నకే దక్కిందన్నారు. నటుడిగా రాణిస్తూనే, రాజకీయ రంగంలోనూ ప్రవేశించి భవిష్యత్తు లో టిడిపికి సమర్థుడైన నేతగా ఎదుగుతున్న తారకరత్న ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు.

యువ నేత నారా లోకేష్ బాబుకు తోడుగా టిడిపి యువతకు వెన్నుదన్నుగా పార్టీ కార్యక్రమాల్లో నాయకులతో పోటీపడుతూ కేడర్ లో కొత్త ఉత్సాహం నింపుతున్న దశలో తెలుగుదేశం పార్టీ తారకరత్న ను కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, బక్కని నర్సింహులు, టిటిడిపి మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర నాయకులు షేక్ ఆరీఫ్, విజయ్, విజి నాయుడు, వెజెండ్ల కిషోర్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు సుభాష్ యాదవ్, వెంకట్ రెడ్డి, తదితరులున్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# టిడిపి కార్యాలయంలో తారకరత్నకు ఘన నివాళి

నందమూరి తారకరత్న మృతిపట్ల వారి చిత్రపటానికి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న తుది శ్వాస విడవటాన్ని టీడీపీ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారని, మంచి భవిషత్తు ఉన్న వక్తికి ఇలా జరగడం చాలా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు గుత్తా సీతయ్య, నాగండ్ల మురళి, సానబోయిన శ్రీనివాస్ గౌడ్, వడ్డే విజయ్, ప్యారిస్ వెంకన్న, గుండె పిన్ని నాగేశ్వరరావు, ఎర్నం జేమ్స్, తలవనేని జయరాం, చింతనింపు నాగేశ్వరావు, గుడిపూడి నాగేశ్వరరావు, మురళీ, తదితరులు పాల్గొన్నారు.



నందమూరి తారకరత్నకు నివాళి అర్పిస్తున్న టిడిపి జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న

# సాయి నాగార్జున ఆధ్వర్యంలో తారకరత్నకు ఘన నివాళి



తెలుగు యువత మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధ్యక్షులు సాయి నాగార్జున ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం, హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్‌లోని ఎన్‌టిటి సర్కిల్‌లో నందమూరి తారకరత్న అకాల మరణానికి చింతిస్తూ, వారి స్మృతికి పలువురు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యానాల అనంత రెడ్డి, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి దూడల సాంబమూర్తి గౌడ్, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యక్రమాల కార్యదర్శి పసల ప్రసాద్, రాష్ట్ర తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి నిర్మల గౌడ్, తెలుగు యువత ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు హేమంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు మేకా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి యాదగిరి, తెలుగు యువత నాయకులు మౌలా అలీ, మధు, ఇంతియాజ్, అవినాష్ కార్తిక్, అంకమ్మ రావు, సురేష్, వినయ్, వివేక్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



తారకరత్న అంత్యక్రియల్లో పాల్గొన్న లోకేష్

నందమూరి తారకరత్న అంత్యక్రియల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు. షేక్ పేట్ మహా ప్రస్థానంలో జరిగిన అంత్యక్రియల్లో తారకరత్నకు కడపటి వీడ్కోలు పలికారు. తారకరత్న అంత్యక్రియల్లో పాల్గొనేందుకు యువగళం పాదయాత్రకు విరామం ఇచ్చి, హైదరాబాద్ వచ్చిన నారా లోకేష్ , సోమవారం అంత్యక్రియల అనంతరం మళ్ళీ హైదరాబాద్ నుంచి బయలుదేరి తిరుపతి  వెళ్ళారు.

**సుహాసిని నివాళి**

తారకరత్న పార్థివ దేహానికి నందమూరి సుహాసిని నివాళి అర్పించారు. ఒక కుటుంబ సభ్యునిగానే గాక   తెలుగుదేశం పార్టీకి సైతం తారకరత్న మృతి తీరని లోటు అని ఆమె పేర్కొన్నారు.

# రౌడీ మూకల దాడి దుర్మార్గం: కంభంపాటి



గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ రౌడీ మూకల దాడి దుర్మార్గమని టిటిడిపి సమన్వయకర్త కంభంపాటి రామ్మోహనరావు పేర్కొన్నారు.  వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రౌడీ మూకలు చెలరేగిపోతున్నాయన్నారు. దాడులు చేసివారిన వదలి, నిరసన తెలిపిన టీడీపీ నేతలను అరెస్ట్ చేయటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విధమైన దుశ్చర్యలు మానులోక పోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.



తారకరత్న పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న టీ.ఎన్.ఎస్.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు రామోజు శివ కుమార్, కార్యక్రమంలో కూకట్ పల్లి అధ్యక్షుడు వెంకటయ్య, శ్రీధర్, సాయిరాం, సంటీప్, సిరాజ్, ఉత్తమ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.